# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 03, నవంబర్ 2025 | 16 పేజీలు




## తల్లి చనిపోయింది అనుకున్నారు

**10 ఏళ్ల తర్వాత ఇంటికితిరిగి వచ్చినందుకు సంతోషించారు**

**అన్నం పౌండేషన్ సేవలు అభినందనీయం**

పినపాక,ప్రభాతవార్త,నవంబర్ 2
తమ తల్లి చనిపోయిందనుకొని కర్మకాండలు నిర్వహించి, తీరా బ్రతికి ఉండి తిరిగి

2వ పేజీలో...

## మణుగూరులో.. ఉద్రిక్తత

**బీఆర్ఎస్ ఆఫీస్‌పై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు**

**ఫ్లెక్సీలు చింపి, ఫర్నిచర్, కంప్యూటర్లు ధ్వంసంచేసి నిప్పుపెట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**భారీగా మోహరించిన పోలీసులు**

**పట్టణంలో144 సెక్షన్ అమలు**


**మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 02: పినపాక నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మణుగూరులోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌పై దాడిచేసి పార్టీ ఫ్లెక్సీలు చింపి, ఫర్నిచర్ ధ్వంసంచేసి పెట్రోల్ పోసి నిప్పంటించి తగలపెట్టారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకుం టామంటూ సోషల్ మీడియాలో వివిద వేదికల ద్వారా హెచ్చరిస్తూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తాము హెచ్చరించి నట్లుగానే సమయం, తేదీ ప్రకటించకుండానే నిశ్శబ్ధ దాడితో పార్టీ కార్యాల యంపైకి దూసుకుని వచ్చి నివురుగప్పిన నిప్పులాంటి ఆగ్రహం తో అడ్డువచ్చిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై భౌతికదాడి చేసి బయటకు నెట్టేశారు. దాడికి ముందుగానే పక్కా వ్యూహం రచిం చుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆఫీసులోకి చొరబడి విధ్వం సంకు పాల్పడ్డారు. పినపాక నియోజకవర్గంలో ఇప్పటివరకు రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్దం మినహా భౌతిక దాడులు, ఆస్తుల ధ్వంసం జరిగిన జరిగిన సంఘటనలు ఇప్పటివరకు చోటుచేసుకొక పోవడంతో జిల్లా వ్యాప్తంగా ఈ సంఘటన పెద్ద చర్చకు దారితీసింది.



**ప్రశ్నించే గొంతు నొక్కేందుకే దాడి -ఎవ్వరిని వదిలిపెట్టం : పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు**

2వ పేజీలో...




## ప్రయివేట్ టీచర్లపై.. కర్ర పెత్తనం

**శ్రమ దోపిడీకి గురి చేస్తున్న విద్యాసంస్థలు**

**ఉపాధ్యాయులను కరివేపాకుల తీసిపారేస్తున్న యాజమాన్యాలు**


**సిబ్బందిపై నిరక్ష్య ధోరణి**

**ఫీజుల దోపిడీపై ఉన్న శ్రద్ధ టీచర్లకు వేతనాల చెల్లింపులో లేదు**

**ప్రైవేట్ విద్యాసంస్థల వ్యాపార ధోరణి**

ఖమ్మం, ప్రభాతవార్త: ప్రైవేట్ విద్యాసంస్థలు మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. వ్యాపారం లో సులువుగా అధిక డబ్బులు సంపాదించాలనే మార్గాలలో విద్యా వ్యాపారం ఒకటిగా ముందు వరుసలో కొనసాగుతుంది. సమాజంలో నేడు విద్య ఒక వ్యాపార ధోరణిగా మారింది. ప్రైవేట్ విద్యాసంస్థలు నడిపే యాజమాన్యులు ఏడాది తిరగకముందే విలా సవంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారు. బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. లగ్జరీ కార్లలో తిరుగుతున్నారు. కోట్లాది రూపాయలు పోగేసుకుంటున్నారు. కానీ ఆయా విద్యాసంస్థలలో పనిచేస్తున్న టీచర్లకు, అధ్యాపకులకు కనీసం వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. నెల గడిచిందంటే జీతం కోసం చెయ్యి చాచి ఒకటికి పది సార్లు అడిగినా కూడా సక్రమంగా జీతం ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిర్వాహకులకు కోట్లాది రూపాయల

2వ పేజీలో...



## అంతులేని కథ

**హక్కుల కోసం పేదల న్యాయ పోరాటం**

**వ్యవసాయ ఫలాలకై సర్కార్‌తో ప్రచ్ఛన్న యుద్ధం**

**ఇంతకీ ఆ భూములపై నిషేధమున్నదా**

**ఏడేళ్ళుగా తెగని సమస్య**

**నేటికీ "స్టేటస్‌కో"**

**రెవెన్యూ అటవీ శాఖల కొంటర్లు పడేదెప్పుడు**

**అన్నార్తుల ఆకలి తీరేదెన్నడు**

**నెల్లిపాక రెవెన్యూలో సాగుతున్న సమస్య**

ప్రభాతవార్త ప్రతినిధి/ భద్రాద్రికొత్తగూడెం
భద్రాద్రికొత్తగూడెం జిల్లా నెల్లిపాక రెవెన్యూలోని కొందరు పేదలు గౌరవ హైకోర్టులో సాగిస్తున్న న్యాయ పోరాటానికి ఏళ్ల నిండుతున్నాయి. అటు అటవీ ఇటు రెవెన్యూ శాఖలు వారి వాదనలకు సంబంధించిన అనేక సాంకేతిక అంశాల్లోని జాప్యమే ఇందుకు కారణం. ముగ్గురు బాధితులు రిట్‌పిటిషన్ నెంబర్: 35176/2018 ద్వారా తమకు న్యాయం కావాలని కోర్టుని అబ్యర్ధించారు. వీరి వాదన ఏమంటే.,అశ్వాపురం మండలం నెల్లిపాక రెవెన్యూలోని 190 సర్వే నెంబర్‌లో (ఇందులో అనేక బై నెంబర్లున్నాయి) గల 20 ఎకరాలకు పైగా

2వ పేజీలో...



# ప్రైవేట్ టీచర్లపై కర్ర పెత్తనం

### (మొదటి పేజీ తరువాయి..)

సొమ్ము వస్తుందంటే దాని వెనకాల ఉపాధ్యాయులు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది కృషి ఎంతో ఉంది. కానీ వారిని కరివేపాకుల తీసిపారేస్తున్నారు. జీతాలు ఇవ్వకపోగా మీరు చదువు సక్రమంగా చెప్పడం లేదని, మీ సబ్జెక్టులలో మార్కులు తక్కువగా వస్తున్నాయని, టైం పంచ్వాలిటీ సక్రమంగా లేదని ఇలా అనేక అవరోధాలు అనేక కొర్రిలు చూపిస్తూ జీతాలు ఇవ్వకుండా వారిని భయబ్రాంతులకు గురిచేస్తూ ఇష్టమైతే ఉండండి లేకుంటే వెళ్ళండి అంటూ కొందరు యాజమాన్యులు తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు. విద్యాసంస్థల కరస్పాండెంట్లు, డైరెక్టర్లు, చైర్మన్లుకే కాదు వారి బంధువులకు కూడా భయపడాల్సిన దైనస్థితి ఏర్పడింది.

**శ్రమ దోపిడీ :**

ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు ఇలా అనేక ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బస్సు డ్రైవర్లు, సిబ్బంది పై యాజమాన్యులు వారి బంధువులు కర్ర పెత్తనం చేస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు. సమయపాలన లేకుండా విద్యాసంస్థలకు రప్పించుకుంటూ పని చేయించుకుంటూ కోట్లాది రూపాయలు సంపాదించుకుంటూ కనీసం వాళ్ళకి చెల్లించాల్సిన వేతనాలు కూడా సక్రమంగా సకాలంలో ఇవ్వకుండా మనోవేదనకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. సభలు, సమావేశాలు, రివ్యూలు, ఆర్థిక వ్యవహారాలు, పండగలు, ప్రెస్ నోట్లు ఇలా ఒకటేమిటి అనేక అంశాలలో ఉపాధ్యాయులను, సిబ్బందిని సమయపాలన లేకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు.

**ప్యాకేజీల పేరుతో కట్టడి :**

కొంతమంది ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు ప్యాకేజీల పేరుతో కట్టడి చేస్తున్నారు. మంచిగా విద్య బోధన చేసే వారికి వార్షిక ప్యాకేజీ కింద ఎంపిక చేసుకొని అందిన కాడికి క్లాసులు తీసుకోమని చెబుతూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఒక ఉపాధ్యాయుడు రోజుకు బోధించాల్సిన క్లాసుల కంటే అదనంగా విద్యార్థుల అందరిని ఒకచోట చేర్చి ప్యాకేజీ టీచర్ తో క్లాసులు తీసుకోవాలని చెబుతూ అలా గల్లి గల్లిన ఏర్పాటు చేసుకున్న బ్రాంచీల చుట్టూ తిప్పుతూ అనేక వేధింపులకు గురి చేస్తున్న సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. వేరే విద్యాసంస్థలకు వెళ్లకుండా టీచర్లపై నిఘ ఉంచుతున్నారు. వేరే ఇతర విద్యాసంస్థలలో మంచిగా విద్య బోధన చేసే అధ్యాపకుల ను తమ విద్యాసంస్థలకు వస్తే అధిక వేతనాలు ఇస్తామంటూ బ్యారా సారాలకు దిగుతున్నారు. బస్సు డ్రైవర్లను, విద్యా సంస్థల్లో పని చేస్తున్న సిబ్బందిని నా నా మాటలు అంటూ గౌరవం మర్యాద లేకుండా కొందరు యాజమాన్లు ఇష్టం వచ్చినట్లు మాటలాంటు అవమాన పరచడం సర్వ సాధారణమైపోయింది. టీచర్లు గానీ అధ్యాపకులనుగాని డ్రైవర్లు సిబ్బంది ఇలా అనేక విభాగాలలో అందిస్తున్న సిబ్బంది ఉంటేనే ఆయా సంస్థలు మనుగడ సాధించేది. కోట్లాది రూపాయల సొమ్ము యాజమాన్యాల జేబులోకి వస్తున్నాయంటే సిబ్బంది కృషి వారి కష్టం ఎంతో ఉంది అనడంలో సందేహం లేదు. కానీ వారి పట్ల యాజమాన్యలు వారి కుటుంబ సభ్యులు బంధువులు, మరికొందరు ప్రిన్సిపల్ లు ఇష్టం వచ్చినట్లు మాటలాంటు వేధింపులకు గురి చేస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తున్నాయి. విద్య సంస్థలలో పనిచేస్తున్న వారికి టిఏ, డిఎ, పీఎఫ్, ఇతర ప్రమాద బీమా సౌకర్యాలు వంటివి ఇవ్వకపోగా, ఇవ్వాల్సిన జీతం కూడా సక్రమంగా నెల నెల ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. చెక్కుల రూపంలో వేతనాలు ఇవ్వాల్సి ఉంటుంది. బ్యాంకు లావాదేవీల వ్యవహారాలలో చెల్లింపులు చేయాల్సి ఉండగా, బ్లాక్ మనీ రూపంలో డబ్బులు చెల్లిస్తూ అందులో కోత విధిస్తూ జీతం తీసుకున్న సంతోషం కూడా లేకుండా చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు తమ పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తే సమాజంలో విలువలు, విశ్వాస నియత లేని వ్యక్తులుగా మిగిలిపోతారు.

# మణుగూరులో తీవ్ర ఉద్రిక్తత

### (మొదటి పేజీ తరువాయి..)

వ్యూహాత్మకంగానే సంఘటన జరిగినట్లుగా తెలుస్తుండగా దిగ్భ్రాంతి చెందడం పోలీసుల వంతు అయింది. బీఆర్ఎస్ ఆఫీస్‌పై దాడి జరగటానికి ముందు వారం రోజులగా పలాన తేదీ నాడు పార్టీ కార్యకర్తల సమావేశం పేరుతో మణుగూరులో ఏకమై ఒక్కసారిగా దాడి జరపాలన్న రీతిలో దాడిలో పాల్గొన్న పలువురు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా చర్చపెట్టుకుని భారీ జన సమీకరణకు సిద్దపడ్డట్లు విశ్వసనీయ సమాచారం ఉంది. ఈ సమాచారం కూడా ఇంటిలిజెన్స్ శాఖ గుర్తించక పోవడం మూలంగానే దాడిలో ఇంత విధ్వంసం జరగటానికి కారణమైంది. ఒక భవన సముదాయం హక్కుల కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య ఏడేళ్లుగా గొడవ జరుగుతుండగా ఈ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజృంభిస్తాయని బీఆరర్ఎస్ ఊహించలేదు. దాడి జరిగిన సమయంలో బీఆర్ఎస్ పార్టీలోని రేగా ప్రధాన అనుచర వర్గం పార్టీ కార్యాలయంలో లేక పోవడం మూలంగా ఆస్తి ధ్వంసం తప్ప ఎటువంటి పరస్పర భౌతిక దాడులకు తావులేక పోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. సామాగ్రీ ధ్వంసంతో పాటు గులాభీ భవనాన్ని మూడు రంగులతో ముంచేత్తిన కాంగ్రెస్ శ్రేణులు ఆఫీస్ పైన బీఆర్ఎస్ పార్టీ జెండాను తొలగించి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. తమ వెంట తెచ్చుకున్న రంగులను కార్యాలయానికి వేసి ఇందిరమ్మ భవన్ పేరుతో ఫ్లెక్సీపెట్టారు. ఇది మా పార్టీ కార్యాలయం అంటూ గతం ప్రభుత్వ హాయంలో బీఆర్ఎస్ పార్టీ తమ కార్యాలయన్ని అక్రమించిందిని ఆరోపిస్తూ ఇప్పుడు మా కార్యాలయం మాకు కావాలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందు కూర్చోని ఆగ్రహంతో నిరసన తెలిపారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలోనే కాగ్రెస్ పార్టీ కార్యక్తలు, పార్టీ నాయకులు ఆఫీసులో ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి నిప్పు పెట్టడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగటంతో ఫైర్ సిబ్బంది అప్రమత్తమై ఘటన స్థలానికి చేరుకుని మంటలను దుపులోకి తీసుకొచ్చారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీస్‌లు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఇరు పార్టీల మధ్యం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో మణుగూరు డీఎస్పీ వి, రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీగా పోలీసు బలగాలు చేరుకుని ఆఫీస్ వద్ద మోహరించాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓఎస్డీ నరేందర్ ఘటన స్థలికి చేరుకుని దగ్గర ఉండి ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు చోటు చేసుకుండా బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. దీంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ముందు జాగ్రత్తలల్లో భాగంగా మణుగూరు పట్టణంలో144 సెక్షన్ అమలులోకి తీసుకువస్తున్నట్లు మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్ స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### ప్రశ్నించే గొంతు నొక్కేందుకే దాడి -ఎవ్వరిని వదిలిపెట్టం

### పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు

ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతును నొక్కేసేందుకు మా కార్యాలయంపై దాడి చేసిన కాగ్రెస్ పార్టీ గుండాలను వదిలిపెట్టమని, చట్టంపై నమ్మకం ఉంది అధికార యంత్రాంగంపై విశ్వాసం ఉందని, కార్యకర్తలు ఎవ్వరూ ఆధైర్య పడవద్దని, తొందర పడవద్దన్నారు. మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డు వేస్తానని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం సాయత్రం మణుగూరు పట్టణంలో అంబేద్కర్ సెంటర్‌లో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఆఫీస్ నా సొంత ఇళ్లు అని పక్కా వ్యూహంతోనే మీము ఎవ్వరూ లేని సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గుండాలా ఆఫీస్‌పై దాడిచేసి మా కార్యకర్తలను కొట్టి గాయపర్చారని, ఆఫీసులో ఉన్న ఫర్నిచర్ ధ్వంసం చేసి పెట్రోల్ పోసి తగల పెట్టారని, అందులో కంప్యూటర్లు, లాప్‌టాప్‌లతో పాటు విలువైన సమాచారం ఉందన్నారు. ఎంతో దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ దాడిలో సుమారు రూ. 6లక్షల వరకు ఆస్తినషజరిగిందన్నారు. నేను తప్పు చేస్తే పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు లేదా డీఎస్పీ చెప్పితే ఖాళీ చేస్తాను, అది నా సొంత బిల్డింగ్ అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా దాడికి ప్రోత్సహించిన వారిని, దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టమన్నారు. డీఎంఎఫ్ నిధులు ఎక్కడికి పోయాయని ప్రశ్నిస్తూ జిల్లాలో రోడ్లు బాగు చేయాలని, గుంతలు పూడ్చాలని డిమాండ్ చేస్తుంటే భయంతో మాపై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ నెల 7న ఎమ్మెల్యేలకు కళ్లు తెరిపించాలని, మంత్రుల్లో స్పందన రావాలని ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల ముట్టడికి పిలుపు నిచ్చామన్నారు. పిరికి పందలు కార్యకర్తలపై భౌతిక దాడిచేసి గాయపర్చారన్నారు. అయినప్పటికీ కార్యకర్తలు సంయమనంతో ఉండాలని, భవిష్యత్ మనదే అన్నారు. అన్ని రకాలుగా చట్టపరంగా చూసుకుంటామని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, ముత్యం బాబు, పగడాల సతీష్ రెడ్డి, వూకంటి ప్రభాకర్, నాగెల్లి వెంకటేశ్వర్లు, అడపా అప్పారావు, వట్టం రాంబాబులు పాల్గొన్నారు.



**తెలంగాణ భవన్ పై దాడి కి పాల్పడ్డ వారి పై రేగా పిర్యాదు**

మణుగూరు తెలంగాణ భవన్ బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు పై ఆదివారం జరిగిన దాడి లో పాల్గొన్న వ్యక్తుల పై మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మణుగూరు డి ఎస్పీ రవీంద్రా రెడ్డి కి వ్రాత పూర్వక పిర్యాదు చేశారు. దాడి ఘటన కు సంబంధించిన వీడియో ల ఆధారంగా దాడిలో పాల్గొన్న సుమారు 100 మంది ని గుర్తించి నట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది.

# అంతులేని కథ

### (మొదటి పేజీ తరువాయి..)

విస్తీర్ణంలో "జామాయిల్" పెంచుకున్నారు. కాగా ఈ భూముల గుండా సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పైప్‌లైన్ నిర్మాణం జరగాల్సి ఉన్న పరిస్థితుల్లో ఇందులో పెంచబడిన జామాయిల్ ఫలసాయాన్ని సదరు ముగ్గురు పేదలు నరుక్కుని ప్రయోజనం పొందడానికి ఎదురైన ఆటంకం కారణంగా ఈ రిట్ ఫైల్ అయింది. తమకు ఆ మేరకు అనుమతులు ఇవ్వడంలేదని, అందువల్ల రిట్‌డైరెక్షన్ కోరుతూ.,రాష్ట్ర అటవీకార్యదర్శి, ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, భద్రాద్రి కలెక్టర్, కొత్తగూడెం అటవీ కన్సర్వేటర్, జాయింట్‌కలెక్టర్, సీతారామాలిఫ్ట్ ఎస్‌డిసి, పిఓ ఐటిడిఎ, కొత్తగూడెం డిఎఫ్ఓ, అశ్వాపురం తహశీల్దార్, ఎఫ్ఆర్ఓ అశ్వాపురం, మొండికుంట బీటాఫీసర్, ఇదిగో వీళ్ళందర్నీ పార్టీలుగా చేశారు.

**ఇన్నేళ్ళుగా జరిగిందేమిటి ?**

గౌరవ హైకోర్టు వారు సుదీర్ఘ విచారణ జరుపుతున్నారు. 01.11.2008 తేదీన "స్టేటస్‌కో" మంజూరయింది. ఆ తర్వాత మరో 10 వాయిదాల సందర్భంగా ఈ ఆర్డర్‌ని న్యాయస్థానం పొడిగించడం, రెవెన్యూ, అటవీ శాఖల వారు తమ పరిమితులకు లోబడి అనేక సంశయాలు వెలిబుచ్చడం, కౌంటర్లకోసం వాయిదాలు కోరడం, ఇదంతా ఓ రొటీన్ ప్రాసెస్ సాగుతున్నది. చివరికి 10.06.2025 తేదీన చివరి వాయిదా రోజు కూడా రెవెన్యూ వారు కౌంటర్ దాఖలు చేస్తామని విజ్ఞప్తి చేయగా 24.06.2025 నాడు పోస్ట్ చేశారు. ఐతే ఆ తదుపరి "లిస్టింగ్ డేట్" మాత్రం సైట్‌లో ఏకారణం చేతనో అందుబాటులో లేదు. నిజానికి ఈ రిట్ ఫైలింగ్ తేదీ 27.09.2028. అంటే ఏడేళ్ళు పూర్తయినట్లే. ఐతే ఈ ఆలస్యానికి కారణం మాత్రం ప్రభుత్వ శాఖలే అనేది కొత్తగా చెప్పక్కర్లేదు. ఎందుకంటే పై పంక్తిలో చెప్పుకున్నట్లు వారి పరిమితులు వారికుంటాయి. న్యాయస్థానాలు కూడా సత్వర న్యాయం అందించాలనే చూస్తాయి. కాకపోతే "ప్రొసీజరల్ డెలిజెన్సీ" అనేది ఎలాగూ తప్పదు. మరి ఇలాంటి పరిస్థితుల్లో పేదలు ఎంతకాలం తమ కడుపులు కాల్చుకుంటారో రెవెన్యూ ఆటవీ శాఖలు కళ్ళు తెరవాలనేది ప్రతీ ఒక్కరూ అంటున్నమాటే. పేదలకు నిజంగా ఆ జామాయిల్ నరుక్కునే హక్కు లేకపోతే అదే నిజాన్ని సమస్త ఆధారాలతో న్యాయస్థానం ముందుంచాలి. బాధితులకు ఏవిధమైన హక్కులు లేవని తేల్చిపారేయాలి. లేదూ..ఈ అభాగ్యుల పక్షానే ధర్మముంటే దాన్నయినా ముందుకు తెచ్చి వారి కుటుంబాల్లో దీపాలు వెలిగించాలి.

# తల్లి చనిపోయింది అనుకున్నారు

### (మొదటి పేజీ తరువాయి..)



ఇంటికి రాగ కన్నబిడ్డలు సంతోషించిన ఘటన మండలంలో ఎలిసిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది, ఘటనపై కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం 10 సంవత్సరాల క్రితం తమ తల్లి గోదావరి వరదల్లో కొట్టుకుపోయి చనిపోయిందనుకొని, కుమార్తెలు కొడుకులు కర్మకాండ నిర్వహించడమే కాకుండా తల్లి పేరుతో సంవత్సరికలు సైతం నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తమ తల్లి బతికే ఉందంటూ వార్త అందడంతో కుటుంబ సభ్యులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చనిపోయిందనుకున్నా కోటమ్మ మహారాష్ట్రలో ఇంతకాలం జీవించి ఉండగా ఆమెను అక్కడ నుండి ఆమె వివరాలు తెలుసుకొని ఖమ్మం పట్టణనికి చెందిన అన్నం ఫౌండేషన్ ఆదివారం స్వగృహానికి చేర్చింది. పదేళ్ల తర్వాత కోటమ్మ తిరిగి రావడంతో ఆ కుటుంబంలో విషాదం తొలగిపోయింది. ఫౌండేషన్ సేవలకు కుటుంబ సభ్యులు అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీనివాసరావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శ్రీనివాసరావు స్వయంగా కుటుంబ సభ్యులతో మహారాష్ట్రకు వెళ్లి ఖమ్మం వరకు చేర్చడమే కాకుండా తమ సంస్థ అన్నం పౌండేషన్ వ్యాన్ లో కోటమ్మ స్వగృహం ఎలిసిరెడ్డిపల్లి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. మానవత్వం చాటుకున్న అన్నం శ్రీనివాసరావును అభినందిస్తూ గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదలకు, అనాథలకు సేవ చేయడం తనకు ఎంతో తృప్తినిస్తుందని తెలిపారు. చనిపోయిందని భావించిన తమ కూతుర్ల, కొడుకుల వద్దకు కోటమ్మను తిరిగి చేర్చడం ఆనందంగా ఉందని తెలిపారు. తమతల్లి తమ వద్దకు రావడంతో కూతుర్లు, కొడుకు ఆనందం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ కార్యాలయం పై దాడి అమానుషం

**కామేపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:**

భారత రాష్ట్ర సమితి కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మణుగూరులో దాడి,ధ్వంసానికి పాల్పడటం అమానుష మని బిఆర్ఎస్ కామేపల్లి మండల మా జీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,మండ ల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరా వు,సామా మోహన్ రెడ్డి అన్నారు.ఆది వారం మండల కేంద్రమైన కామేపల్లిలో నిర్వహించిన సమావేశంలో వారు ప్రసం గించారు.కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వా విధానాలను ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా వ్య తిరేకతకు భయపడి మణుగూరు,పినపా క నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యాల యం పై దాడి చేయడం వారి ప్రభుత్వ నిరంకుశ పరిపాలనను తెలియజేస్తుంద న్నారు.ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదని,ప్రజల మద్దతు లేని వారు మాత్ర మే హింసను సృష్టిస్తారని ఆరోపించారు. ఇలాంటి దాడులు,బెదిరింపులకు బీఆర్ ఎస్ పార్టీ భయపడదని స్పష్టం చేశారు. దాడి ధ్వంసానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు



పునరావతం కాకుండా చూడాలని డి మాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు వడియాల కృష్ణారె డ్డి,బట్టు శంకర్,మూడు కృష్ణ ప్రసాద్ నాయక్,అజ్మీర రాజు,జరపల భగవాన్, లకావత్ బీమా,రాయలవెంకన్న,జల్లి రా ములు,కన్నమాల రాంబాబు,ఆదూరి ప్ర సాద్,పాలెం మధు,దేవుండ్ల కృష్ణయ్య, ముప్పాళ్ల రాము,జరపల మోతి లాల్, లకావత్ బాలాజీ,కరీం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులనే చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే రాగమయి

**తల్లాడ, నవంబర్ 02, ప్రభాతవార్త**

వంటింటికే పరిమితమవుతున్న మహిళలకు సుస్థిర ఆదాయం రావాలంటే మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిదయానంద్ విజ్ఞప్తిచేశారు. ఆదివారం మండల పరిధిలోని నూతనకల్‌లో సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, ఐకెపి ఏపిఎం జి. రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే ఆత్మస్థైర్యం కూడా అవసరమని, దీనికి తోడు అన్ని రంగాల్లో ముందుకు వచ్చినప్పుడే అవకాశాలు అందుతాయని గుర్తు చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడినడ, మహిళలను కోటీశ్వరులనుచేయాలని ఏకైక లక్ష్యంతో అనేక బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని, దాదాపు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఖరీఫ్‌లో రైతు పండించిన పంటను ప్రభుత్వం నిర్దేశించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ



సమాఖ్యలు సొసైటీ పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యేను, మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోళ్ళ గంగారావు, వైస్ చైర్మన్ కాపా సుధాకర్, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓ త్రివేణి, ఏపిఎం జి. రవికుమార్, దగ్గుల రఘుపతిరెడ్డి, గణేశుల రవి, పోట్రు శరత్, పగడాల లచ్చిరెడ్డి, కొమ్మినేని ప్రభాకరరావు పాల్గొన్నారు.

# విప్లవోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి

**తల్లాడ, నవంబర్ 02, ప్రభాతవార్త**

విప్లవోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా అన్నారు. నవంబర్ 1 నుండి 7వ తేదీ వరకు విప్లవోద్యమ స్మారక ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం తల్లాడ పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లాల్‌మియా మాట్లాడుతూ కేంద్రంలో మోడి ప్రభుత్వం మతోన్మాద పాసిజాన్ని పెంచి



పోషిస్తుందన్నారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన మొంథా తుఫాన్ వలన నష్టపోయిన ప్రజలను, రైతాంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా విప్లవోద్యమ వీరుల స్ఫూర్తితో దోపిడి, పీడన, కుల, మత, ఆర్థిక, అసమానతలు లేని నూతన ప్రజాతంత్ర విప్లవం కోసం జరిగే వర్గ పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటి అధ్యక్షులు పటాన్ నాగుల్‌మీరా, నాగేశ్వరరావు, రామకృష్ణ, వెంకటి, కిషోర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సత్యం, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## మేధో మదన సదస్సుకు తరలివెళ్ళిన ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు



**తల్లాడ, నవంబర్ 02, ప్రభాతవార్త**

ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం హైద్రాబాద్‌లో జరిగే మేధో మదన సదస్సుకు ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా నుండి తరలివెళ్ళారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించడం కోసం సుప్రీం కోర్టులో పిటీషన్ వేసిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రత్యేకత చాటుకుందని, కార్యక్రమానికి ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత



**తల్లాడ, నవంబర్ 02, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన దూపాటి అంకంరాజు కుటుంబానికి 1989 బ్యాచ్ పూర్వ విద్యార్థులు చేయూత నిచ్చారు. ఆదివారం ఆ కుటుంబానికి రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని అంకంరాజు కుమార్తె హిమజ పేరుతో ఐదు సంవత్సరాల పాటు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దగ్గుల కరుణాకర్‌రెడినడ, గుడిపల్లి నారాయణ, నంబూరు శ్రీనివాసరావు, బండారు జనార్ధన్‌రావు, కోపెల్లి అప్పారావు, నల్గొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి పరామర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త:**

శనివారం ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందిన మేదర బస్తీకి చెందిన ములుగురి లక్ష్మీ ృ మృతదేహానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పూలమాల వేసి నివాళులర్పించారు. తల్లి మరణాన్ని తట్టుకోలేక పుట్టెడు దుఃఖంలో ఉన్న పిల్లల్ని ఓదార్చి, మృతురాలి భర్త శ్రీనివాస్ కు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం



చేశారు. వారి వెంట లగడపాటి రమేష్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పోతు పురుషోత్తం, రాధకృష్ణ, పిల్లి రాజయ్య, సంజీవ్, రాంబాబు, సురేష్, డైమండ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువ రైతు మృతి

**కారేపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త**



సింగరేణి మండలంలోని పోలంపల్లి గ్రామపంచాయతీ మోకాలు గుంపు గ్రామానికి చెందిన యువ రైతు అరెమ్ నాగేంద్రబాబు (28) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం సాయంత్రం తన ఇంటికి వద్ద టీవీ చూస్తుండగా అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. స్థానికులు వెంటనే గమనించి ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన స్థానిక గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## పట్టణంలో మొక్కుబడిగ సెంట్రల్ లెటింగ్ పనులు దుమ్ముతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు: జనసేన

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త:**

అశ్వరావుపేట అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ ౖలెటింగ్, రహదారి విస్తరణలపనుల్లో జాప్యం రకరకాల కారణాలు రకరకాల ఊహాగానాలు ఏది ఏమైనప్పటికీపూర్తిస్థాయిలో వాటర్ రింగ్ చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనిజనసేన నాయకులు డేగల రాము పేర్కొన్నారు. ఆదివారం రోడ్డు పనులనుపరిశీలించిన ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ, సెంట్రల్ ౖలెటింగ్ పనులుఅనేది ఏదో మొక్కుబడిగా చేస్తున్నారని అన్నారు.




ఏదో ఒకసారి రెండుసార్లుఅది కూడా పూర్తిగా పట్టణం మొత్తం కాకుండా ఎక్కడో అక్కడక్కడ తడిపేసివెళ్లడం వల్ల నిత్యం రద్దీగా ఉండే అశ్వరావుపేట వాహనాలతో దుమ్ము దూళితోవిపరీతమైన కాలుష్యం రోజురోజుకీ పెరిగి ప్రజల్లో ఆరోగ్యం మీద ప్రభావితంచేస్తుందన్నారు. అందులో భాగంగా జనసేన పార్టీ నుంచి ఏదో చిరు సాయంఅనుకోండి జనసేన పార్టీ తరఫునుంచి మా వంతు వాటర్ ట్యాంకర్ ద్వారారోడ్డుని తడుపుతున్నామని తెలిపారు. అధికారులు ప్రజలు ఇబ్బందులు పడకుండాచర్యలు చేపట్టాలని జనసేన నాయకులు కోరారు.

,,,

**రిజిస్ట్రేషన్ డాక్యుమెంటర్స్ పోయినది**

మా అమ్మ గారైన దేవ అంజలి పేరున కొత్తగూడెం. కూలిలైన్, ఎంజి రోడ్ నందు వున్న ఇంటి నెంబర్ 5-8-70 మరియు పాల్వంచ గాంధీనగర్, ఇంటి నెంబర్ 11-2-146 నీకు సంబధించిన డాక్యుమెంట్స్ నెంబరే 98 ఆఫ్ 1986, 1493 ఆఫ్ 2006 రిజిస్ట్రేషన్ కాబడినది. 5 నెలల క్రితం పాల్వంచ గాంధీనగర్ నుండి బైక్ పై బస్టాండు వైపు వెళ్తుండగా మిస్ అయి పోయినవి అని తెలిసిన నాటి నుండి వెతికి నప్పటికి ఫలితం లేక చివరి ప్రయ త్నంగా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను. ఇట్టి డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినచో నా అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు. **సెల్ నెంబర్లు 8919665516, 9948199712**

# కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌ను స్వాధీనం చేసుకోవడం పట్ల హర్షం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పినపాక మణుగూరు కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నాయకత్వం అండగా నిలుస్తామని తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో నేడు చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు ర్యాలీగా బయలుదేరి, గతంలో బీఆర్ఎస్ పార్టీగా మార్చబడిన ఇందిరా భవన్‌ను తిరిగి కాంగ్రెస్ కార్యాలయంగా స్వాధీనం చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీని విడిచి వెళ్లిన తరువాత, పార్టీకి ప్రతీకగా ఉన్న ఇందిరా భవన్‌ను బీఆర్ఎస్ భవన్ గా మార్చి అక్కడి జెండాలు, ఫర్నిచర్, బోర్డులు మార్పు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ అన్యాయానికి ముగింపు పలుకుతూ నేడు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తు ర్యాలీగా వెళ్లి బీఆర్ఎస్ పార్టీ జెండాలు, ఫర్నిచర్, బోర్డులు బయటకు తీసి, ఆ భవనంపై తిరిగి కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, త్యాగం చేసిన కార్యకర్తల కృషి ఫలితంగా ఇందిరా భవన్ తిరిగి కాంగ్రెస్ పతాకం కిందకి వచ్చింది. అప్పటి సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క డిసిసి అధ్యక్షులు పొదేం వీరయ్య నేతృత్వంలో మణుగూరు పట్టణం లోని టిఆర్ఎస్ నాయకులు ఆక్రమించిన కాంగ్రెస్ భవనాన్ని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లినప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని పార్టీ ఆఫీస్ దగ్గరికి వెళ్లకుండా అడ్డుపడిన విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి, హథ్ సే హాథ్ జోడో పాదయాత్ర పినపాక నియోజకవర్గం లో చేసిన సందర్భంగా మణుగూరు కేంద్రంలో ఆనాడు పీసీసీ అధ్యక్షుడైన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తల కృషితో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను తిరిగి స్వాధీనం చేసుకుంటామని అప్పట్లో స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక భవనం తిరిగి సాధించిన సంఘటన కాదు. ఇది కాంగ్రెస్ ఆత్మగౌరవం తిరిగి గెలిచిన క్షణం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రజల గుండెల్లో స్థానం సంపాదిస్తోంది. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ ఛైర్మన్ తెల్లం సీతమ్మ మాజీజడ్పీటీసీ అనేం సత్యనారాయణ మూర్తి మట్టా శివాజీమోతుకూరి శ్రీకాంత్ కెల్లా శేఖర్ గెడ్డం బాలాజీ అల్లాడి వెంకటేష్. తోట రమేష్ లంక ప్రసాద్ ఖాదర్ పాయం వెంకటేష్ పొడియం సుబ్బారావుబొల్లిశేఖర్. జె. వెంకటేశ్వర్లు. కొమ్ము రంజిత్ మద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పార్టీ కార్యాలయాలను కాల్చడం హేయమైన చర్య

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** అధికారాన్ని అడ్డం పెట్టుకొని భౌతిక దాడులకు పాల్పడుతూ, ప్రజాస్వామ్య విలువలను మంట కలుపుతూ ప్రజల సమస్యల పరిష్కార కేంద్రాలుగా ఉన్న మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ గూండాలు దాడి చేసి, నిప్పంటించి కార్యకర్తలపై దాడి చేయటం హేయమైన చర్య అని, ఈ దాడులకు ప్రోత్సహిస్తున్న వారిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ ట్టీ జానీ పాషా, డిమాండ్ చేశారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దాడిచేసి ధ్వంసం చేసి తగలబెట్టిన దుందుడుకు చర్యని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లక్ష్మీ నగరం ప్రధాన రహదారి పై ధర్నా చేశారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అడ్వైజర్ కొత్త. మల్లేశ్వరరావు, నాయకులు నూపా. సీతయ్య, సరియం. సీతారాం, పొదుతూరి. నాగరాజు, జంగిటి. రాము ,జిలకర. గంగరాజు, పాండ్రా. రాంబాబు, మడకం .కొండబాబు, వెంకటేశ్వర్లు, మడకం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో ధాన్యం అక్రమ కొనుగోలుపై దళారీ వ్యవస్థను జిల్లా కలెక్టర్ అరికట్టాలి: జీఎస్పీ




**చర్ల ప్రభాతవార్త:** చర్ల మండలం గుంపెనగుడెం గ్రామంలో ఇర్పరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జాయింట్ యాక్షన్ కమిటీ కో ఛైర్మన్ పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీలో ధాన్యం కొనుగోలుపై దళారీలు విచ్చలవిడిగా ఆదివాసి ప్రజానీకనూ మోసం చేస్తూ, వడ్లు కొనుగోలు లో తేమశాతం వంకతో మరియు పచ్చి వరి ధాన్యం కొనుగోలు లో దళారీ వ్యవస్థ ఏకమై ఆదివాసి రైతుల్ని ముంచడానికి కంకణం కట్టుకున్నారు అని ఆరోపించారు, ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మరియు భద్రాద్రి జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు, ప్రభుత్వం తక్షణమే సీసీ కొనుగోలు కేంద్రాలు అర్హులైన ఇందిరా క్రాంతి మహిళ సంఘాలతోని కేంద్రాలు ఏర్పాటు చేసి దాని ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని, మేందా తుఫాను కారణంగా నష్టం జరిగిన ఆదివాసి రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఏజెన్సీ ప్రాంతంలో దళారీ వ్యవస్థ సిండికేట్ అయి రైతులను నట్టేట ముంచడానికి పూనుకున్నారని అన్నారు, తక్షణమే వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ప్రభుత్వం పై ఆదివాసి సంఘాలు పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ కో కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దొర, గొండ్వాన సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్, పూనెం. వరప్రసాద్ దొర, చర్ల జేఏసీ నాయకులు, నూప. రమేష్, తుర్రం రాజు. సోడి. రాజేష్, తుర్రం. రవి, సమ్మయ్య పాల్గొన్నారు.

## చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన చర్ల పోలీసు

**చర్ల ప్రభాతవార్త:** మణుగూరు పట్టణంలో ఆదివానం కాంగ్రెస్ పార్టీ గుండాలు బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు పై దాడి చేసి ఫర్నిచర్ కంప్యూటర్ లకు నిప్పుపెట్టడం మరియు కార్యకర్తల పై భౌతిక దాడి చేయడం నీ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. అదేసమయంలో మండల నాయకులు మణుగూరు వెళ్తున్నారు అనే సమాచారంతో ఎటువంటి ఘటనలు జరగకుండా ముందస్తు జాగర్తగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మరియు మండల సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్ పంజా రాజు యూత్ మండల అధ్యక్షుడు అంబోజి సతీష్ ఎడ్ల రామదాసు లను ముందస్తుగా అరెస్ట్ చేశారు ఇట్టి అరెస్టు ను మండల కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా ఖండించారు.






## నర్సింగ్ వృత్తి బాధ్యతతో నిర్వహించాలి

**- అదనపు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ డి.సైదులు**



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్లో గల మారుతి పారా మెడికల్ నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం బిఎస్సీ మొదటి సంవత్సరం, జిఎన్ఎం మొదటి సంవత్సరం విద్యార్థినులకు క్యాపింగ్ సెర్మనీ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమాననికి అదనపు జిల్లా వైద్యశాఖ అధికారి డారకటనఖ డి. సైదులు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనది, బాధ్యతతో కూడి ఉన్నదని, విధి నిర్వహణలో లోపం లేకుండా నైపుణ్యతతో నిర్వహించవలెనని తెలిపారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ.. నర్సింగ్ వృత్తిలో శిక్షణ పొందిన వారికి అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, స్వదేశంతో పాటు విదేశీ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు పొందవచ్చని, విద్యార్థినులు ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత 100 శాతం తీసుకువచ్చేందుకు నూతన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.సుబ్బరాజు, డాక్టర్ యం.వి.కోటిరెడ్డి, డాక్టర్ పి.పుల్లయ్య, డాక్టర్ యం.రామకృష్ణ, డాక్టర్ ఆర్. చైతన్య, డాక్టర్ జి.వి.వి.సుదర్శనరావు, డాక్టర్ జయభారతి, జనరల్ మేనేజర్ శాస్త్రీ, పర్సనల్ డిపార్టుమెంట్, ఏషియన్ గ్యాస్ట్రాఎంటరాలజీ హాస్పిటల్, హైదరాబాద్, యం.దమయంతి, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా సమాధుల పండుగ

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:**



సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలో ని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సమాధుల తోటలో సమాధుల పండుగను క్రైస్తవ సోదరులు ఆదివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. దేవుని యందు నిద్రించిన వారి పితరులను సమాధులను దర్శించుకుని వివిధ రంగు రంగు పూలతో సమాధులను అలంకరిస్తూ , కొవ్వొత్తులు పెట్టి స్మరించుకున్నారు. దేవుని యందు నిద్రించిన వారు ప్రభువలే పునరుద్దానులై క్రీస్తుతోపాటు లేపబడతారని క్రైస్తవులు నిరీక్షణ. ఈ సమాధుల పండుగ నవంబర్ 2 నిర్వహించుకోవడం ప్రతి సంవత్సరం ఆనవాయితీ. ఈ సాంప్రదాయాన్ని క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్టేట్ చైర్మన్ కే టి విజయ్ కుమార్, మరియు ఫా స్ట్రేట్ సెక్రెటరీ రితీష్ రెడ్డి, ట్రెజరర్ ప్రసాద్ రావు ఫాస్టేట్ కమిటీ పాల్గొన్నారు.



# సింగరేణి సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహణ..

- కొత్తగూడెం క్లబ్ వేదికగా ఈ నెల 11న మెగా జాబ్ మేళా
- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం
- ప్రభుత్వ, సింగరేణి అధికారులతో 6న సమన్వయ సమావేశం...
- వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త:



నిరుద్యోగుల కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష ్యంగా ఈ నెల 11 న మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నామని, కొత్తగూడెం నియోజకవర్గం తో పాటు చుట్టు పక్కల ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని ఎం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సహకారంతో ఈ నెల 11న కొత్తగూడెం క్లబ్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని , ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలానే సదుద్దేశంతో చేస్తున్న ఈ ప్రయత్నానికి అన్నీ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సేవ సంఘాలు కలిసి రావాలని ఎం ఎల్ ఏ పిలుపునిచ్చారు. హైదరాబాద్ తో పాటు ఈత ప్రాంతాలకు చెందిన సుమారు 60కంపెనీలు ఈ జాబ్ మేళా లో పాల్గొంటున్నాయి వివరించారు. ఐ టీ, బ్యాంకింగ్, ఫార్మసీ, బీ పీ ఓ, సర్వీస్ సెక్టార్, మార్కెటింగ్ తదితర రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. జాబ్ మేళా కు హాజరయ్యే అభ్యర్థులు ఆన్ లైన్ లో కూడా దరఖాస్తు చేసుకునేలా, క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ నెల 6న జిల్లా అధికారులతో, సింగరేణి ఉన్నతాధికారులతో ఒక సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి మరిన్ని వివరాలను వెల్లడించనున్నట్లు ఎం ఎల్ ఏ పేర్కొన్నారు. సుమారు రెండువేల మంది యువతకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రతీ ఒక్కరూ ఈ జాబ్ మేళా కు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సింగరేణి జనరల్ మేనేజర్ షాలెం రాజు, ఏ జీ ఎం కోటిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, నాయకులు కంచర్ల జమలయ్య, మల్లికార్జున, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌పై దాడి అప్రజాస్వామికం

- దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త:



మణుగూరు తెలంగాణ భవన్ పై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ్మ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తెగబడటం సరికాదని హితవు పలికారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజాస్వామికంగా భౌతిక దాడులు చేస్తోందని తెలిపారు. నాడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యాలయంపై, అలాగే మాజీమంత్రి హరీష్ రావు కార్యాలయం పై ఇదేవిధంగా దాడులు చేశారని గుర్తు చేశారు. తమ సొంత ఇంటిని పార్టీ కార్యాలయంగా మార్చుకుని జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలను భౌతికంగా గాయపరిచి, పార్టీ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేసి నిప్పు పెట్టిన కాంగ్రెస్ గూండాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధ్వంసకర వాతావరణ సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు.

## సత్తుపల్లి జెవిఆర్ఓసి బాయి బాట పట్టిన రజాక్

- సమస్యలు తెలియజేసిన ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు

రుద్రంపూర్, నవంబర్ 2 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శనివారం బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. జేవియర్ ఓపెన్ కాస్ట్ పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో రజాక్ బాయి బాట నిర్వహించి జేవియర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల సమస్యల గురించి తెలుసుకున్నారు. తక్కువగా ఉన్న వివిధ డిపార్ట్మెంట్ ల మ్యాన్ పవర్ నియమించాలని కోరినారు. హెమ్ స్పేర్ పార్ట్స్ తెప్పించి రిపేర్ చేయించాలని అలానే కొత్త హెమ్ మిషనరీ వచ్చేలా చూడాలని, ఉద్యోగస్తులు అందరికీ 75 ప్లేడే ఇవ్వాలని, స్థానిక పీవీఎన్ఆర్ సెంటెనరీ కాలనీలో మెరుగుపరచవలసిన మౌలిక సదుపాయాల గురించి మరియు వివిధ సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ , సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ మల్లారు కొమరయ్య అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి , సురేష్ చంద్ర శేఖర్, దావూద్ రఫీ , కిష్టారం పిట్ సెక్రటరీ బాలాజీ సిహెచ్ పిట్ సెక్రటరీ నగేష్ మురళి కిషన్ రావు శ్రీనివాస్ రమేష్ విజయ్ గోపి మున్వర్ ఖాన్ లింగమూర్తి నాగేశ్వర రావు ఇతర ఐఎన్టీయూసీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## టిఆర్ఎస్ కార్యాలయం వద్ద పోలీసుల బందోబస్తు

కొత్తగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన నేపథ్యంలో జిల్లా కేంద్రం సమీపంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. జిల్లాలో కాంగ్రెస్కు టిఆర్ఎస్కు మధ్య జరుగుతున్న వైరం నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జిల్లా పార్టీ కార్యాలయం దాడి చేసే అవకాశం ఉన్నట్లు తెలియడంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఈ దాడులను నివారించేందుకు ముందస్తుగానే జిల్లా పోలీసులు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకొని కాంగ్రెస్ కార్యకర్తలు నుంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.

## కాకర్ల గ్రామపంచాయతీకి లక్ష విలువ కలిగిన ఫ్రీజర్ వితరణ

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 2:

మండల పరిధిలోని కాకర్ల గ్రామపంచాయతీకి అదే గ్రామానికి చెందిన పాతర్లపాటి వెంకయ్య, సూరమ్మ, పాతర్లపాటి అప్పయ్య, నాగరత్నం, పాతర్లపాటి గోపయ్య, లక్ష్మి ్మనర్సమ్మ జ్ఞాపకార్థం కుమారులు, కూతుళ్లు, మనవళ్ళు అందరూ కలిసి సుమారు లక్ష విలువ చేసే డెడ్ బాడీ ఫ్రీజర్ ను పంచాయితీ సెక్రటరీ నానిబాబుకు అందజేశారు. ఈ



కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ముగిసిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు...

- కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్‌లో ప్రతిజ్ఞ

రుద్రంపూర్, నవంబర్ 2 ప్రభాతవార్త:



సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా మన సింగరేణి సంస్థలో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 02 వరకు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం దిశా నిర్దేశాలతో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుంది. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో చేసే పౌరుల సత్యనిష్ట ప్రతిజ్ఞ ఉద్యోగస్తులతో పాటుగా ఈ వారోత్సవ కాలంలో వివిధ కంపెనీ కార్యక్రమాలలో ఉద్యోగస్తులతో పాటు వారి కుటుంబ సభ్యులతో హాజరవుతున్న ప్రదేశాలు సిఈఆర్ క్లబ్, సేవా సెంటర్స్ కూడా పౌరుల సత్యనిష్ట ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. అందులో భాగంగా శనివారం కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ. ఎ క్లబ్ నందు క్లబ్ డే సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు విశిష్ట అతిధిగా కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు జి. మధుర వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... మన సింగరేణి నందు విజిలెన్స్ అవగాహనా వారోత్సవ ప్రతిజ్ఞ అయినా పౌరుల సత్యనిష్ట ప్రతిజ్ఞ ను ఉద్యోగస్తులే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ప్రతిజ్ఞను చేసి పాటించాలనే దృక్పథంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్న గౌరవనీయులు మన సంస్థ చైర్మన్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజిలెన్స్ అవగాహనా వారోత్సవ ప్రతిజ్ఞ అయినా పౌరుల సత్యనిష్ట ప్రతిజ్ఞ కుటుంబ సభ్యులతో చేయించడానికి గల ముఖ్య కారణం అవినీతి నిర్మూలించడం కుటుంబాలనుంచి ప్రారంభం అవుతుందని, తల్లిదండ్రులు పిల్లలకు నీతి నిజాయితీ మొదలైన విషయాలను తెలియజేస్తూ చర్చించినప్పుడే వారికి తప్పు ఒప్పులు తెలుస్తాయి అలాగే ఎటువంటి చెడు నడతలకు పోకుండా ఉంటారని తద్వారా వారు అవినీతికి తావివ్వకుండా వారి జీవితాలు అవినీతి రహిత సమాజంగా నిర్మించుకోగలుగుతామని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లలకు మంచి చెడు తారతమ్యాలను తెలియజేస్తూ మంచి విషయాలను తెలియజేసి వాటి పాటించేలా చూడాలని అన్నారు. కొత్తగూడెం ఏరియా లో ప్రతి ఒక్క ఉద్యోగి మరియు వారి కుటుంబ సభ్యులు ఎటువంటి లాలూచి పడకుండా, కచ్చితమైన నియమ నిబంధనలు పాటిస్తూ అవినీతి నిర్మూలనకు కృషి చేస్తూ సంస్థ పురోగాభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు వారివద్దకు వచ్చిన ప్రతీ ఫైల్ ను అలసత్వంతో ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తూ కొత్తగూడెం ఏరియాని అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి సంస్థకు ఉత్పత్తి, లాభాలు, భద్రత, సంక్షేమంతో పాటు సంస్థలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శికంగా అవినీతి రహితముగా విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమైన అంశమని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు సేవా అధ్యక్షురాలు జి మధురవాణి, డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డీజీఎం (ఈ ఎం) జె. క్రిస్టోఫర్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు, పద్మావతి ఖని ఏజెంట్ ఆర్.బి. మహాతో ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడిని తీవ్రంగా ఖండించిన పూసల విశ్వనాథం

పాల్వంచ రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ఈ దాడిలో పార్టీ కార్యాలయంలోని జెండా గద్దెను కూల్చివేయడం, కుర్చీలు, ఫర్నిచర్, కంప్యూటర్ పరికరాలు వంటి సామగ్రిని ధ్వంసం చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన పాల్వంచ మండల బీఆర్ఎస్ ఇన్‌చార్జి పూసల విశ్వనాథం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీ కార్యాలయాలపై దాడి చేయడం అత్యంత తీవ్రమైన చర్య అని పేర్కొంటూ, ఇటువంటి ధోరణులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. పక్కా ప్రణాళికతో కాంగ్రెస్ నేతలు దాడి చేశారని ఆరోపించిన ఆయన, ఘటనలో పాల్గొన్న వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ పట్టణంలో నిరసనలు చేస్తాం అన్ని వ్యక్తం చేశారు.

# ప్రతి ఏడాది అన్నదానం...

## - ఐక్యతను చాటిచెప్తున్న ముస్లిం యువకుడు...

పాల్వంచ టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త:



ప్రస్తుతం మా మతం గొప్పదంటే మా మతం గొప్పదంటు గొడవలు, తగాదాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఏడాది ఓ ముస్లిం యువకుడు ఐక్యతను చాటిచెప్తున్నారు. పాల్వంచ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో ఎస్కే కలీష్ అనే ముస్లిం వ్యక్తి ఆధ్వర్యంలో మాలధారణ అయ్యప్ప స్వాములకు ఆదివారం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసంలోనే అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో దీక్షలు చేస్తున్నటువంటి స్వాములకు అన్న ప్రసాదం వితరణ చేయాలని ఉద్దేశంతో 500 మంది స్వాములకు అన్న వితరణ చేశారు. ఒక ముస్లిం దూకుడు యువకుడు హిందువులకు చెందిన స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో యమహా రమేష్ ,అక్రమ్, బి శ్రీనివాస్ గురు స్వామి, భోగినేని శీను,సాయిని మహేంద్ర చౌదరి, భోగినేని సందీప్, బేతం శెట్టి వెంకట, మల్లెల నాగేందర్, రెడ్డి మల్ల మణికంఠ , ఎస్ పి చారి, రాజ్యలక్ష్మి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న పోలీసులు దర్యాప్తు..

## - నిందితుల కోసం 8 బృందాలు ఏర్పాటు

## - సాంకేతిక టెక్నాలజీనీ ఉపయోగిస్తున్న బృందాలు

## - పాతర్లపాడు పరిసర ప్రాంతాల్లో జల్లడపడుతున్న పోలీసులు

చింతకాని నవంబర్ 2 ప్రభాతవార్త:





సిపిఎం రాష్ట్ర నాయకులు పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య ఘటనలో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు శుక్రవారం తెల్లవారుజామున సిపిఎం నేత రామారావును తన ఇంట్లో వాకింగ్ చేసి సేద తీరుతున్న క్రమంలో గుర్తుతెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి అత్యంత పాశవీకంగా కత్తులతో పొడిచి హత్య చేసిన సంగతి తెలిసిందే రామారావు హత్యపై సిపిఎం శ్రేణులు తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకులే హత్య చేపించారని ఆరోపించడంతో పోలీసులకు కీలకంగా మారింది మరోవైపు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పోలీసులకు త్వరితగతిన నిందితులను పట్టుకోని కఠినంగా శిక్షి ంచాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఖమ్మం సీపీ సునీల్ దత్ నేతృత్వంలో పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పాతర్లపాడు గ్రామం తో పాటు చుట్టుఉన్న పరిసర ప్రాంత గ్రామాలలో సిసి ఫుటేజీలతో పాటు నిందితుల అడుగుజాడలను పర్యవేక్షి స్తున్నారు. అంతేకాకుండా అపరిచిత వ్యక్తులు చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడెక్కడ ఉన్నారు గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక బృందాలుగా విడిపోయి విచారణ చేస్తున్నారు హత్య చేసిన పరిస్థితి పరిశీలిస్తే కచ్చితంగా ప్రొఫెషనల్ కిల్లర్లేనని పోలీసులు నిర్ధారణకు రావడంతో అటువంటి కిల్లర్లకు స్థానికులకు ఏ మేరకు ప్రమేయం ఉంటుందనే కోణంలో పూర్తిస్థాయి విచారణ చేస్తున్నారు. ఈ కేసు పై సిపిఎం రాజకీయ హత్యగా విమర్శలు చేస్తున్న క్రమంలో రాజకీయంగాను ,ఆర్థిక సామాజిక వ్యక్తిగత అంశాల కోణంలో పోలీసు యంత్రాంగం దృష్టి సారించి విచారణ చేస్తున్నది. ఈ కేసు కు సంబంధించి సంఘటన జరిగిన పాతర్ల పాడు గ్రామంలో సంఘటనకు సంబంధించి ఎవరు నోరు మెదపకపోవడం తో పోలీసుల విచారణ మందకూడిగా సాగుతుందన్న అభిప్రాయాలు పోలీసు వర్గాల నుండి వెల్లడవుతున్నాయి. ప్రతిష్టాత్మకంగా ఈ కేసును పోలీసులు విచారణ చేస్తుండడంతో పాటు జిల్లాలో జరిగిన ఇతర హత్య కేసులపై కూడా ప్రత్యక్ష పరోక్ష సంబంధాల కోణంలో కూడా పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తున్న క్రమంలో నిందితులు దొరికితే తప్ప హత్యపై వెల్లడవుతున్న ఊహ జనిత ప్రచారాలకు తెరపడనుంది.

# కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం న్యాయం చెయ్యాలని గీత కార్మికుల డిమాండ్

## - రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున గౌడ కులస్తులు హాజరుకావాలని పిలుపు

## - గ్రామస్థాయిలో ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమిని మంజూరు చేయాలి

ముదిగొండ, ప్రభాతవార్త నవంబర్ 2:




ముదిగొండ మండలంలోని గోకినపల్లి గ్రామంలో ఆదివారం కల్లు గీత కార్మిక సంఘం మండల మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సభ అధ్యక్షులు మొక్క నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఖమ్మం జిల్లా గీత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు మెరుగు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో సూర్యాపేట జిల్లాలో జరగనున్న రాష్ట్ర మహాసభలకు గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గీత కార్మిక సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమిని ప్రభుత్వం మంజూరు చేసి, తాటి ఈత చెట్లను నాటి కల్లు ఉత్పత్తికి డిమాండ్ కల్పించాలని కోరారు. అదేవిధంగా, నీరా కల్లు ఉత్పత్తి మరియు నీరా కేఫ్‌లను ప్రోత్స హించాల్సి న అవసరం ఉందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా గీత కార్మిక సంఘం అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరసగాని తిరుపతి, మండల గౌరవాధ్యక్షులు కందిమల్ల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి మరికంటి శ్రీనివాసరావు గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ మహాసభలో ముదిగొండ మండలంలోని వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు, గీత కార్మికులు, పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నికలు జరిగాయి. ఇందులో మొక్క నాగేశ్వరరావు గౌడ్‌ను మండల అధ్యక్షుడిగా, మరికంటి శ్రీనివాసరావు గౌడ్‌ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలి...

లక్ష్మీ మ్రదేవిపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:



జిల్లాలోని మణుగూరు బి ఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి సామాగ్రిని తగలబెట్టి కార్యకర్తలను తీవ్రంగా గాయపరిచిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజాస్వామ్యంలో దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇలాంటి నీతిమాలిన చర్యలు మానుకోవాలని ఆదివారం మణుగూరులో జరిగిన సంఘటన గతంలో రేగ కాంతారావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇలాంటి చర్యలు ఏ రోజైనా చేపట్టారా! రాజకీయంగా ఎదుర్కోలేని దమ్ము లేని నాయకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతూ బి ఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులను చేయాలనుకుంటే ఒక్కొక్క బి ఆర్ఎస్ కార్యకర్త అగ్గి కాగడాల మారి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామని లక్షీ మ్రదేవి పల్లి మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావుతో పాటు మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్ పాషా, మాజీ సర్పంచ్ తాడూరి రజాక్, మండల ప్రచార కార్యదర్శి బట్టు కనకరాజు , మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, గోనె సురేష్, రాజవరపు మురళి, తంబళ్ల శ్రీనివాస్ ఆకురాతి నరేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని హెచ్చరించడం జరిగింది.

# బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి

## - దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

ఆళ్లపల్లి 02 నవంబర్ ప్రభాతవార్త:


మణుగూరు తెలంగాణ భవన్ పై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని ఖండిస్తున్నామని ఆదివారం మండల కేంద్రంలో మర్కోడు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యంలో దాడులకు తెగబడటం సరికాదని కాంగ్రెస్ అధికారంలో రాగానే ప్రజాస్వామికంగా భౌతిక దాడులు చేస్తుందని తమ సొంత ఇంటిని పార్టీ కార్యాలయంగా మార్చుకొని జిల్లా అధ్యక్షుడు రేగాకాంతారావు పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్నారని తెలంగాణ భవనంపై ఏమైనా హక్కుల పత్రాలు ఏమైనా ఉంటే అవి చట్టపరంగా చేసుకొని తీసుకోవాలని అన్నారు. కానీ ప్రభుత్వ మాది అధికారం మాది మేము ఏమి చేసినా పని అవుతదిలే అనుకుని కాంగ్రెస్ కార్యకర్తలు భౌతిక దాడులకు పాల్పడటం కరెక్ట్ కాదని వారన్నారు. తెలంగాణ భవనంలో ఉన్నటువంటి ఫర్నిచర్ ధ్వంసనం చేసి నిప్పిపెట్టి టిఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా గాయపరిచిన కాంగ్రెస్ గుండాలపై తక్షణమే సీసీ ఫుటేజ్ ద్వారా పరిశీలించి దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. విధ్వంసకర వాతావరణ సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాయం నరసింహారావు కార్యదర్శి బాబ తాళ్లపల్లి రవి వేమూరి రాంబాబు ఏమూరి సత్యం కంచర్ల రవి టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆశయం శాశ్వతం - లక్ష్యం తాత్కాలికం - ఆచరణ కీలకం

**- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా**

బోనకల్, ప్రభాతవార్త:



ఆశయం శాశ్వతం. లక్ష్యం తాత్కాలికం కాగా ఆచరణ కీలకం అని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో ఆశయం లక్ష్యం ఆచరణ అనే అంశంపై క్లాస్ బోధించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మనుషులందరికీ ఆశయం శాశ్వతం, సమానం అని పల్లా కొండలరావు అన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడుకోవడమే ఈ ప్రపంచంలో అత్యుత్తమ ఆశయమన్నారు. ఆశయానికి ప్రయాణం మాత్రమే ఉంటుంది తప్ప గమ్యం ఉండదన్నారు. ఎప్పటికప్పుడు మెరుగైన సమాజం నిర్మించుకోవడం, అంతరాలు, అసమానతలు,పీడన, దోపిడి, ఆధిపత్యం తొలగించుకునేలా ప్రజల్లో చైతన్యం పెంచేలా స్టడీ సర్కిల్ సభ్యులు కృషి చేయాలని కోరారు. ప్రకృతిని ప్రజలను కాపాడేందుకు ఉపయోగపడే వివిధ అంశాలపై చర్చించడం, క్లాసులను బోధించే టీచర్లను తయారుచేయడం లక్ష్యంగా పెట్టుకుని పని విభజన చేసుకుని లక్ష్య సాధన దిశగా ఆచరణ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. పని విభజనలో భాగంగా ఈరోజు నేనేం చేయాలి అనేది వర్క్ ఎక్స్పీరియన్స్ డైరీ వ్రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆశ ఆకాశంలో పని పాతాళంలో ఉంటే ఏ లక్ష్యం సాధించలేమన్నారు. లక్ష్య సాధనలో ఆచరణే కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతతో పని చేసి సమిష్టిగా శ్రమిస్తే లక్ష్యం సాధించడం తేలిక అవుతుందన్నారు. లక్ష్యం తాత్కాలికం, మధ్యంతరం , దీర్ఘకాలికం అనేవిగానూ వ్యక్తిగత, సమిష్టి లక్ష్యాలుగా ఉంటుంటాయనీ అయితే అంతిమంగా ఏ లక్ష్యమైనా ఆశయానికి లోబడి ఉండాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, గండు సైదులు, మురళీ, ఉప్పర శ్రీను, బూర్గుల అప్పాచారి, చలమల హరికిషన్ రావు, గుగులోతు నరేష్, ఏసుపోగు బాబు, రామారావు




# గీత కార్మికులకు తాడి చెట్లను లాటరీ ద్వారా పంపకం

బోనకల్, ప్రభాతవార్త:



మండలం లోని ఆళ్లపాడు గ్రామంలోని గీత కార్మిక సభ్యుల సంఘ సమావేశం లో ఆళ్లపాడు గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం ఆధ్వర్యంలో ఆదివారం గీత కార్మిక సభ్యులంతా లాటరీ ద్వారా ఆలపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో గల దాటి చెట్లను గీత కార్మికుల పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గీత కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ కిట్లను అందజేస్తుందని అదేవిధంగా గీత కార్మికులకు రావలసిన ఎక్స్గ్రేషియా పెంచడం జరిగిందని అదేవిధంగా ఖమ్మం లో గీత కార్మికుల సంక్షేమ భవన్ నిర్మించడం జరుగుతుందని రానున్న రోజుల్లో పెన్షన్ పెంపుదల అర్హత కలిగిన సభ్యులకు కొత్త సభ్యత్వాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుడిద రామారావు తోట వెంకన్న బొమ్మగాని సాంబయ్య కందుల శ్రీను మంద తిరుపతి అరవపల్లి శ్రీను మరీదు వేణు మరీదు గోపిరాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# చలికాలంలో హై బీపీ పేషెంట్లు అప్రమత్తంగా ఉండాలి..

**- బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బీపీ షుగర్ ప్రత్యేక 62వ క్యాంపు విజయవంతం..**

**- ప్రముఖ బీపీ, షుగర్, జనరల్ వైద్యులు టీ.పవన్ కుమార్**

**- దుర్గా విరించి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ క్లినికల్ కార్డియాలజిస్ట్ కిరణ్ కుమార్**

బోనకల్, ప్రభాతవార్త :



చలికాలంలో హైబీపీ పేషెంట్లు అప్రమత్తంగా ప్రముఖ బీపీ షుగర్ జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్, దుర్గా విరించి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ క్లినికల్ కార్డియాలజిస్ట్ కిరణ్ కుమార్ గుదికొండ లు అన్నారు. మండల కేంద్రంలో ప్రతినెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి ప్రకాష్ రావు జ్ఞాపకార్థం బీపీ షుగర్ 62 వ ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్, కిరణ్ కుమార్, కిరణ్ కుమార్ గుదిగొండ లు మాట్లాడుతూ.... ప్రస్తుత తరుణంలో హైబీపీ అనేది చాలా మందికి వస్తోందనీ, ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వాళ్లకే వచ్చేదనీ అన్నారు. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా హైబీపీ బారిన పడుతున్నారనీ అన్నారు. ఇందుకు ఒత్తిడే ప్రధాన కారణమని తెలుస్తోందని, దీని వల్ల చాలా మందికి గుండె జబ్బులతోపాటు హార్ట్ ఎటాక్‌లు వస్తున్నాయన్నారు. దీంతో యుక్త వయస్సులోనే ప్రాణాలను కోల్పోతున్నారనీ, కనుక ఎవరికైనా హైబీపీ ఉంటే అసలు నిర్లక్ష్యం చేయకూడదనీ అన్నారు. ఇక పలు అధ్యయనాల ప్రకారం చలికాలంలో హార్ట్ ఎటాక్‌లు ఎక్కువగా వస్తాయని తేలిందని, ఈ సీజన్‌లో రక్త ప్రసరణ సరిగ్గా ఉండదనీ తెలిపారు. దీంతో బీపీ పెరుగుతుంది. ఫలితంగా హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కనుక చలి కాలంలో ప్రతి ఒక్కరూ తమ గుండె ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాల్సి ఉంటుదని అన్నారు. శీతాకాలంలో శరీరంపై చల్లటి వాతావరణం ఎఫెక్ట్ పడు తుందని, శరీరానికి తగినంత రక్త సరఫరా చేసేందుకు, వెచ్చదనంగా ఉంచేందుకు గుండెకు పనిపెరుగుతుందనీ తెలిపారు. దీంతో గుండె కండరాలకు ఆక్సిజన్, పోషకాల సరఫరా తగ్గుతుందనీ, దీని వల్ల బ్లడ్ ప్రెజర్ అధికమవడం, రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగు తుందనీ తెలిపారు. ఛాతినొప్పి, శ్వా స తీసుకోవడంలో ఇబ్బంది, ఎగువశరీర ప్రాంతాల్లో నొప్పి, వికారం, వాంతులు, కళ్లుతిర గడం, చల్లని చెమట వంటి లక్షణాలు కన్పిస్తే వైద్యులను సంప్ర దించాలనీ, బిపి, షుగర్ పేషంట్లతో పాటు మాంసం తినేవారు, మద్యం అధికంగా సేవించేవారు యేడాది ఒక్కసారి ఈసిజీ, 2డి ఇకో, టిఎంటీ, లిపిడ్ ప్రొఫైల్, హెచ్బిఏ1సి పరీక్షలు చేయించు కోవాలనీ కోరారు. తప్పనిసరిగా వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈ క్యాంపు లో పేషంట్లకు, బీపీ, షుగర్, ఈసీజీ, టుడి ఈకో తదితర పరీక్షలను నిర్వహించి, వైద్యులు టి పవన్ కుమార్, కిరణ్ కుమార్ గుదిగొండ వైద్య సేవ అందించారు. క్యాంపులో మందులను బతినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్ఎంపీడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్ర రావు, మాతంగి శ్రీనివాసరావు, ఆకెన పవన్, సిపిఎం నాయకులు షేక్ నజీర్, క్యాంపు సహాయకులు యంగల గిరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మాటికి సామినేని ది రాజకీయ హత్యే..

**- ఫిర్యాదు చేసిన నిందితులను అదుపులోకి తీసుకోకపోవడం ఏంటి...**

**- విచారణ పేరుతో రామారావు కుటుంబ సభ్యులను పోలీసులు వేధిస్తున్నారు..**

**- భట్టి అండ ఉందని కాంగ్రెస్ నాయకులే అంటున్నారు**

**- డిప్యూటీ సీఎం అండ ఉందని సిపిఎం అనటం లేదు**

**- హంతకులను వెంటనే అరెస్టు చేయాలి**

**- కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాము మానుకోవాలి**

చింతకాని ప్రభాతవార్త నవంబరు 2 :

పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ సామినేని రామారావుది ముమ్మాటికి రాజకీయ హత్యేనని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్ర స్థాయి లో ఆరోపించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నున్న మాట్లాడుతూ సామినేని రామారావుని రాజకీయ కారణాలతోనే కాంగ్రెస్ గుండాలు హత్య చేశారని స్పష్టం చేశారు. సామినేని రామారావు భార్య స్వరాజ్యం తన భర్తను కాంగ్రెస్ కు చెందిన వారే హత్య చేశారని తాను హత్య చేసేటప్పుడు స్వయంగా చూశానని పేర్లతో సహా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై ఎటువంటి విచారణ చేయకుండా, అరెస్టు చేయకుండా కేవలం రామారావు కుటుంబ సభ్యులను విచారణ పేరుతో పోలీసులు వేధింపులకు ఎందుకు గురి చేస్తున్నారో పోలీసులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సామినేని రామారావు హత్య తర్వాత ఆ కుటుంబం తీవ్ర బాధలో ఉండగా పదేపదే కుటుంబ సభ్యులను పోలీసులు విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తమకు డిప్యూటీ సీఎం అండ ఉందని రామారావు హంతకులే ప్రచారం చేసుకుంటున్నారని, సిపిఎం ప్రచారం చేయటం లేదని ఆయన ఆయన తెలిపారు ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కాంగ్రెస్ నాయకులు సామినేని రామారావు హత్యపై పదే పదే తప్పుడు ప్రచారం ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులకు పదేపదే తప్పుడు ప్రచారం చేయవలసిన అవసరం ఏమొచ్చిందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రామారావు హత్య జరిగిన వెంటనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రామారావు హత్యను ఖండిస్తూ హైదరాబాదులో ప్రకటన చేయటంలో అసలు విషయం దాగి ఉందన్నారు. ఆ వెంటనే గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం పెట్టి తప్పుడు ప్రచారం ఎందుకు చేయవలసిన అవసరం ఏమొచ్చిందో చెప్పాలన్నారు. రామారావు భార్య స్వరాజ్యం ఫిర్యాదులో పేర్కొన్న వారిని పోలీసులు ఎందుకు విచారణ చేయటం లేదో జరుగుతున్న పరిణామాలు బట్టి తమక స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. రామారావు హత్యను పక్కదారి పట్టించేందుకు పోలీసుల విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే పోలీసులు రామారావు కుటుంబాన్ని విచారణ అంటూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు పదేపదే రామారావు హత్య ఆస్తి తగాదాల, కుటుంబ గొడవల వలన జరిగిందని ఎందుకు ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు.పోలీసులు కూడా అదేవిధంగా విచారణ కొనసాగిస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు, పోలీసులు కలిసి రామారావు హత్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సామినేని రామారావు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారని కాంగ్రెస్ నాయకులు పదేపదే ఓ మీడియా సంస్థ ద్వారా తప్పుడు కథనాలు వ్రాయిస్తున్నారని విమర్శించారు. సామినేని రామారావు రాజకీయాలలో చాలా చురుకుగా, కీలకంగా వ్యవహరిస్తున్నాడని ఆయన స్పష్టం చేశారు. పాతర్లపాడు గ్రామంలో సామినేని రామారావు సిపిఎం కు అత్యంత ప్రధాన నాయకుడు అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టే విక్రమార్క హంతకులకు అండగా ఉంటున్నాడనే అనుమానాలు జరుగుతున్న పరిణామాల బట్టి చూస్తే అర్థం అవుతుందన్నారు. డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లుగా పోలీసులు విచారణ నిర్వహిస్తే సిపిఎం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. నిందితుల ఫోన్లను పోలీసులు నేటి వరకు ఎందుకు స్వాధీనం చేసుకోలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వారేమైనా దేశము విడిచి పారిపోయారా అంటూ పోలీసులను ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల, వారి ప్రోత్సాహం, సహకారంతోనే రామారావు ని హత్య చేశారని ఆయన స్పష్టం చేశారు. రామారావు హత్య కంటే ప్రమాదకరంగా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారానికి దిగారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించకుండా, అనుమానితులను, నిందితులను విచారించి, అరెస్టు చేయకుండా కేసును తప్పుదారి పట్టించాలని ప్రయత్నం చేస్తే సిపిఎం అవసరమైతే జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబంటి రాము ,నాయకులు వత్సవాయి జానకి రాములు, తోటకూరి వెంకట నరసయ్య బల్లి వీరయ్య గడ్డం కోటేశ్వరరావు దేశ బోయిన ఉపేందర్ ఆలస్యం రవి కాటబత్తిని వీరబాబు లింగం కోటి కిలారు కిరణ్ నన్నక కృష్ణమూర్తి వాకా సీతారామరెడ్డి చంద్రావు గడ్డం మద్దిని బసవయ్య రమణ తదితరులు పాల్గొన్నారు

# పోడు అక్కు పత్రాల సాకుతో అడవిని నరికితే ఆడైన.. మగైన.... సరే జైల్ పాల్ కావాల్సిందే..

**- ఇప్పటికే నలుగురు జైలు పాలు**

**కాగా.. త్వరలో మరికొందరు**

**- ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య**

చంద్రుగొండ ప్రభాతవార్త :







చంద్రుగొండ మండలంలో ఫారెస్ట్ రేంజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య తన సిబ్బంది సహకారంతో అడివిని ధ్వంసం చేస్తున్న వారిని కటకటాల పాలు చేస్తున్నారు గత నెలరోజుల వ్యవధిలోనే ఆడ మగ అని తేడా లేకుండా నలుగురిని జైల్ పాల్ చేసిన ఫారెస్ట్ ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

చంద్రుగొండ మండలంలో గత ప్రభుత్వంలో అర్హులైన వారికి పోడు పట్టా హక్కు పత్రాలు పొందిన కొందరు పోడు రైతులు అక్కుపత్రాల సాకుతో ప్రభుత్వం ఇచ్చిన అక్కుపత్రం కంటే ఎక్కువ అడవిని ధ్వంసం చేస్తూ ఆక్రమించుకునే అందుకు మీటర్ల కొద్ది అడవిని నరుకుతు ఆక్రమించుకునే వారిని గుర్తించి వారిపై పలుమార్లు స్టేషన్ల లో కౌన్సిలింగ్ ఇచ్చిన వీరి తీరు మారకపోగా తన సిబ్బందిపై భౌతిక దాడులు కు దిగుతూ ప్రజల్లోకి వచ్చేసరికి ఫారెస్ట్ అధికారులే తమను వేధిస్తున్నారు అంటూ ప్రచారం చేస్తూ తమ విధులకు ఆటంకం కలిగిస్తూ ఏమైనా అంటే అట్రాసిటీ కేసులు పెట్టిస్తాం అంటూ బేస్ క్యాంప్ సిబ్బందిని బెదిరిస్తున్న వారిపై ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య ప్రత్యేక దృష్టి సారించి వారి ఆగడాలను తమ సెల్ ఫోన్ లో చిత్రీకరించి వారిపై ఫారెస్ట్ లో కేసులు నమోదు చేస్తున్న సరే కొందరికి డబ్బు బలమో లేక అహంకారమో తెలియదు కానీ అడవుల ను ఆనుకొని ఉన్న పోకల గూడెం బీట్ పరిధిలో రావికంపాడు దుబ్బ తండ గ్రామాలకు చెందిన కొందరు ఆక్రమించుకునే వారి బరతం పట్టేందుకు గత నెల 13న రావికంపాడు గ్రామానికి చెందిన వ్యక్తిని జైలుకి పంపించగా .దుబ్బ తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ వెంకన్న గుగులోతు లాలి తేజావత్ సరోజ అనే ముగ్గురూఅడవిని ధ్వంసం చేస్తూ ఆక్రమించుకుంటున్న ఆధారాలను ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు అదే నెల 27 తారీఖున సమర్పించగా రిపీట్ గా ధ్వంసం చేస్తున్నారని స్పష్టమైన ఆధారాలు చూపడంతో ఆగ్రహించిన ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఇలా అడవులను నరుకుకుంట పోతే అడవులనేదే ఉండవు ఆధారాలన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి వారిని జైలుకు పంపాలి ఫారెస్ట్ అధికారులు ఆదేశించడంతో వారిని జైలుకు తరలించారు వీరితో పాటు మరికొద్ది రోజుల్లో మరికొందరిని కూడా జైలుకు పంపించేందుకు ఫారెస్ట్ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.



అడవిని ధ్వంసం చేసిన వ్యక్తులను జైలుకు తరలించిన ఫైల్ ఫోటో

ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి ఎఫ్.ఆర్.ఓ ఎల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో ఉన్న అన్ని శాఖల కంటే ఫారెస్ట్ శాఖ భిన్నంగా ఉంటుంది అన్నారు ఫారెస్ట్ శాఖ కాకుండా అన్ని శాఖల వారు పనులు ప్రజల కు చేస్తూ వెంటనే ప్రతిఫలం వస్తుంది అనుకుంటున్నా ప్రజలకు మాత్రం అడవిలోకి రావద్దనడం వల్ల వారికి మేము శత్రువుల కనిపిస్తున్నావు కానీ మిగిలిన శాఖల వారు చేస్తున్న పనులు వల్ల వెంటనే ప్రతిఫలం వస్తుంది మా శాఖ చేస్తున్న సర్వీస్కు మాత్రం కాస్త లేటుగా రావడంతో మమ్మల్ని ఎవ్వరు గుర్తించటం లేదు అన్నారు .ఉదాహరణకు మన ఏరియాలో బొగ్గు ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది అంత వేడిని తట్టుకునే శక్తి చెట్లకు మాత్రమే ఉంటుంది చెట్ల వల్ల ఆక్సిజన్ తో పాటు వర్షాలు కురుస్తాయి అడవులు లేకపోతే వర్షాలే కురువవు వర్షాలే కురువకపోతే మనుషుల మనుగడే ఉండదు అందుకే ఫారెస్ట్ శాఖ పై అన్ని శాఖల వారితో ప్రజలకు అవగాహన కల్పిస్తే బాగుంటుంది అన్నారు.ఇకపోతే రావికంపాడు దుబ్బ తండ గ్రామాల వారు కొందరు పోడు అక్కుపత్రాల సాకుతో అడవిని ధ్వంసం చేస్తున్నారు వారినీ ఎన్నోసార్లు మందలించముపోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశాము సిఐ నుండి డి.ఎస్.పి దాకా అవగాహన కల్పించాము ఆఖరికి ఫారెస్ట్ ఎఫ్డిఓ వరకు ఎవేర్నెస్ కల్పించిన సరే వారి లో మాత్రం మార్పు రాలేదు అడవిని ఆక్రమించుకుంటే భూమి వస్తుందన్న ఆశతో సిబ్బంది పై దాడికి దాడి చేస్తున్న ఘటనని చిత్రికిస్తున్న సెల్ ఫోన్లు సైతం లాక్కొని తమ ప్రైవేట్ పార్ట్ లో దాచిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. ఇలాంటి ఆధారాలన్నీ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కి చూపడంతో గత నెల 27న ఇద్దరు మహిళలతో పాటు మరో వ్యక్తికి జైలు శిక్ష విధించి జైలుకు పంపించారు అన్నారు.వీరితో పాటు మరి కొద్ది రోజుల్లోనే మరికొందరు జైల్ పాల్ అవుతారని ఎల్లయ్య వివరించినారు.

# "నల్లా" మదిలో మరో వినూత్న ఆలోచన...

**- జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకం...**

**- నేటి నుండి ప్రారంభం**

పాల్వంచ టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త:

నిరుపేద విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతూ.. వారికి ఏదో ఒక మేలు చేయాలని తపనితో ఖిశ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ఖి వ్యవస్థాపకులు నల్ల సురేష్ రెడ్డి ఒక వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు లే మనకెందుకు అని ఆగిపోకుండా తాను చేయగలిగినంత మంచి పనులు చేస్తూ ప్రతి ఒక్కరితో శభాష్ అనిపించుకుంటున్నారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం పౌష్టికాహారమే బలమైన భవిష్యత్తు అనే నినాదంతో పాల్వంచ బసవ తారక కాలనీలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం సోమవారం నుండి మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచి నాణ్యమైన పౌష్టికాహారం కలిగిన భోజనాన్ని అందించడం జరుగుతుందని సురేష్ రెడ్డి వెల్లడించారు ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నల్ల సురేష్ రెడ్డిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.




**- నల్లా మదిలో మరో వినూత్న ఆలోచన...**

ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతో ముందుకు నడిచే వారికి ఎప్పుడు వినూత్న ఆలోచనలు అందరితో అభినందనలు శభాష్ అనిపించుకునే పనులే యాదికొస్తాయని మరోసారి నిరూపించారు నల్లా సురేష్ రెడ్డి.. పాఠశాలలు విద్యార్థులకు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ ఇతర సామాగ్రి అందించడమే కాకుండా అసలు జిల్లాలో ఎక్కడా లేని విధంగా పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తన సొంత ఖర్చులతో ప్రారంభించనున్నారు నవంబర్ 3 సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. శ్యామల గోపాలన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ తరపున చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతూ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు. నిరుపేద విద్యార్థుల కోసం ఇంత మంచి ఆలోచన చేసిన నల్లా సురేష్ రెడ్డి జిల్లా ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# సిఆర్ఎం బృందంతో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్షా సమావేశం

కొత్తగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త:



జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించుటకు సిఆర్ఎం (కామన్ రివ్యూ మిషన్) బృందం ఆదివారం జిల్లాను సందర్శించింది. ఈ సందర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన సిఆర్ఎం బృంద సభ్యులు, జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్న సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో అమలు జరుగుతున్న ప్రధాన ఆరోగ్య కార్యక్రమాలు, జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు, మాతా-శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ చర్యలు, వైద్య సేవల విస్తరణ, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత తదితర అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. సిఆర్ఎం బృందం నవంబర్ 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ వైద్య సంస్థలను సందర్శించి, ఆరోగ్య సేవల అమలు స్థాయిని, సిబ్బంది పనితీరును, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించనుంది. ఈ సందర్భంగా బృందం వైద్య సదుపాయాల అందుబాటు, మౌలిక వసతుల వినియోగం, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను కూడా విశ్లేషించనుంది. ఈ బృందంలో డాక్టర్ గురిందర్ బీర్ సింగ్ - అడ్వైజర్, డాక్టర్ బి. వెంకట శివారెడ్డి - అసిస్టెంట్ ప్రొఫెసర్, ఏ ఐ ఐ ఎం ఎస్ మంగళగిరి, డాక్టర్ అజయ్ పాండే - అసిస్టెంట్ ప్రొఫెసర్, పి ఆర్ సి లక్నో, డాక్టర్ అంకిత కంకర్య - అసిస్టెంట్ ప్రొఫెసర్, పి జి ఐ ఎం ఏ ఆర్ చండీగఢ్, డాక్టర్ అనర్ సింగ్ డాకర్ - సీనియర్ కన్సల్టెంట్, ఎన్ హెచ్ ఎం పాలసీ, డాక్టర్ కల్పనా భవానియ - సీనియర్ కన్సల్టెంట్, సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. జయలక్షి ్మ, వివిధ ఆరోగ్య ప్రోగ్రాం ఆఫీసర్లు, జిల్లా ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.



# అన్నదానం మహా పుణ్య కార్యం

**- అయ్యప్ప దేవాలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం**

పాల్వంచ టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో ఎస్కే కలీష్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం మహా పుణ్యకార్యమని అన్నారు. కార్తీక మాసంలోనే అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో దీక్షలు చేస్తున్నటువంటి స్వాములకు ఆదివారం అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది భక్తులు పాల్గొన్నారు.ఒక ముస్లిం కులాలకు అతీతంగా స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పలువురు ప్రశంసించారు.భారతీయులంతా ఒకటే అనే పదానికి చక్కని ఉదాహరణగా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరం. ఈ కార్యక్రమంలో యమహా రమేష్ , అక్రమ్, బి శ్రీనివాస్ గురు స్వామి భోగినేని శీను, సాయిని మహేంద్ర చౌదరి, భోగినేని సందీప్ బేతం శెట్టి వెంకట, మల్లెల నాగేందర్, రెడ్డి మల్ల మణికంఠ, ఎన్ పి చారి, రాజ్యలక్షి ్మ కిషోర్ భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్బాల్‌కు మల్లెమడుగు విద్యార్థుల ఎంపిక

## - రాష్ట్రస్థాయికి నాలుగురు విద్యార్థులు

**ఖమ్మం అర్బన్, నవంబర్ 2(ప్రభాతవార్త):** రాష్ట్రస్థాయి ఫుట్బాల్ కు మల్లెమడుగు విద్యార్థుల ఎంపిక అయ్యరని పిడి బియ్యని కృష్ణయ్య తెలిపారు. శనివారం వివి పాలెం సిడర్ వ్యాలి స్కూల్ గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ జి ఎఫ్ జూనియర్ ఫుట్బాల్ సెలక్షన్ ట్రయల్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థులు వి. పల్లవి, టి ఉమ 9వ తరగతి, జి నందిని ఏడవ తరగతి, ఎం జానీ 9వ తరగతి లు వికారాబాద్ లో నవంబర్ 3నుండి 5 వరకు జరుగు ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి జూనియర్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సాంబమూర్తి పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. పల్లవి, జాని గత సంవత్సరంలో ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి కి ఎంపికైనారని, చదువులో నలుగురు టఫర్ గా



ఉన్నారని వారు తెలియజేశారు. రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మి ్మ, జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఆదర్శ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబమూర్తి, ఇంచార్జ్ కృష్ణవేణి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేలు 59, 60వ డివిజన్ల కార్పొరేటర్స్ నిరంజన్ లలితా రాణి గ్రామ పెద్దలు కృష్ణ, సూర్యం, కృష్ణమూర్తి, జానీమియా, తాటికొండ శ్రీనివాస్ తిరుపతిరావు, వైకుంఠ చారి, బట్ట పోతుల సతీష్, సైదులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# నేటి నుంచి ఇంజనీరింగ్ కళాశాలలు బంద్

## - ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 2, ప్రభాతవార్త:**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలలో బంద్ కు పిలుపునిచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం ఫీజుల రియంబర్స్మెంట్ రూపంలో 900 కోట్లు విడుదల చేయాలని ఇంజనీరింగ్ కళాశాలల సమైక్య తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అల్టిమేట్ విధించింది. ఫీజుల విడుదలలో ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడంతో పలు దెబ్బలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పందిస్తూ ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు తీసుకొని సరైన సౌకర్యాలు కల్పించని కళాశాలలో విజిలెన్స్ తనిఖీలు చేయాలని ఆదేశించడంతో కళాశాల సమైక్య సంఘం తీవ్రంగా పథకం ఇస్తూ సీఎం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ యధావిధిగా నవంబర్ 3 నుంచి తలపెట్టిన కళాశాల బంద్ కార్యక్రమం కొనసాగుతుందని సమాఖ్య చైర్మన్ రమేష్ బాబు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలలు నేటి నుంచి ఆందోళన బాట పట్టనున్నాయి. అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, , సిబ్బంది, కళాశాల యాజమాన్యాలు ఈ ఆందోళన బాట పట్టనున్నాయి. వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యాయి.

# ప్రిన్సిపల్ వర్సెస్ వైస్ ప్రిన్సిపాల్.!

- విద్యార్థుల పట్ల వివక్షత
- పూర్తి కానీ 10వ తరగతి సిలబస్
- వార్షిక పరీక్షల సమీపిస్తున్న వేల విద్యార్థుల్లో గుబులు
- ప్రిన్సిపల్, వైస్ ప్రీన్సిపాల్ విధులకు డుమ్మా..
- రిజిస్టర్లో సంతకాలు
- ప్రశ్నార్థకంగా విద్యార్థుల జీవితాలు ?

**ఇల్లందు టౌన్, నవంబర్ 2, ప్రభాతవార్త:**

గ్రామీణ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన ఈఎంఆర్ఎఫ్ (ఎమ్ఆర్ఎస్) స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులు భయంతో కూడిన అనిశ్చితిలో తెలియాడుతున్నారనే వార్తలు ఉన్నాయి. విద్యార్థి భవిష్యత్తుకు కీలకమైన టెన్త్ బోర్డు పరీక్షలు దగ్గరపడుతున్న తరుణంలో మ్యాథ్స్ సబ్జెక్ట్ సిలబస్ పూర్తి కాకపోవడం గమనార్హం, పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ లు తరచూగా దుమ్మాకొడుతూ మోసాలు చేస్తూ రిజిస్టర్‌లలో తప్పుడు సంతకాలు పెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి లేకపోలేదు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతుంటే అధికారుల నుంచి వ్యంగ్య సమాధానాలు మాత్రమే వస్తున్నాయనే విమర్శలు లేకపోలేదు. విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లకు బాధ్యత లేకపోతే పిల్లల కలలు కేవలం కలలుగానే మిగిలిపోతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్ట్‌లో గత ఆరు నెలల్లో కేవలం 6 చాప్టర్లు మాత్రమే పూర్తి చేయబడ్డాయని పక్కా



సమాచారం. మిగిలిన 6 చాప్టర్ల సంగతి దేవుడికి తెలుసు అన్నట్టుగా ప్రిన్సిపల్, సిబ్బంది వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బోర్డు పరీక్షలకు మిగిలిన కేవలం రెండు నెలల్లో అసంపూర్తి సబ్జెక్ట్‌ను ఎలా పూర్తి చేస్తారని అడిగినప్పుడు, ప్రిన్సిపల్ రెండు నెలల్లో పూర్తి సబ్జెక్ట్ కంప్లీట్ చేస్తాం అని వ్యంగ్యంగా సమాధానం ఇచ్చారని, తర్వాత తనకు ఇష్టమైన ధోరణిలో మాట్లాడారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ సెలవుల్లో ఉన్నప్పటికీ విధుల్లో ఉన్నట్టుగా రిజిస్టర్‌లలో సంతకాలు చేస్తున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మరోవైపు వైస్ ప్రిన్సిపల్ కామర్స్ సబ్జెక్ట్‌ను కూడా పూర్తి చేయలేదని విద్యార్థులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఈ అసంపూర్తి సిలబస్ వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారనేది వాస్తవం. తమ పిల్లలు రాత్రంతా మ్యాథ్స్ చాప్టర్లు చదువుతూ బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్నారని, టీచర్లు సెలవుల్లో తిరుగుతుంటే ఎలా ముందుకు వెళ్తారని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు పూర్తికాని సిలబస్ నీ త్వరితగదన పూర్తి చేసి మరో మారు రివిజన్ చేయించాలని, విధులు, విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మధ్య కొనసాగుతున్న అంతర్గత కలహాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉన్నతాధికారులపై ఎంతైనా ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పి.డి.యస్.యూ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి..

## - విద్యార్థి ఉద్యమానికి మైలురాయి కానున్న సత్తుపల్లి కేంద్రం..
## - జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్

**సత్తుపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను అడ్డుకునే దిశగా, సమానత్వ సమాజ స్థాపనకు సంకల్పంగా ఈనెల 4వ తేదీన సత్తుపల్లి కేంద్రంగా పి.డి.యస్.యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను నిర్వహించనున్నట్లు పి డి




ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ తెలిపారు. స్థానిక నీలం రాంచంద్రయ్య భవన్ లో ఆదివారం జరిగిన పి.డి.యస్.యూ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూరాష్ట్రం ఏర్పడ్డాక విద్యా వ్యవస్థలో మార్పులు వస్తాయని ప్రజలు ఆశించినప్పటికీ, బీఆర్ఎస్ పాలనలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ విద్యా రంగం మరింత దెబ్బతిందని విమర్శించారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఆసరాగా నిలిచిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లలో నిరక్ష ్యం కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రీయ, ప్రజా విద్యా పరిరక్షణ, ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి.డి.యస్.యూ నిరంతర పోరాటాలు కొనసాగిస్తోందని తెలిపారు. 1960లలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాల ప్రభావంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా పుట్టిన పి.డి.యస్.యూ, జార్జ్ రెడ్డి వంటి వీర విద్యార్థుల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి దిశా నిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు. ఈ మహాసభలు విద్యార్థి ఉద్యమ చరిత్రలో మరో మైలురాయి కానున్నాయని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామిక వాదులు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయకులు నవీన్, ఈశ్వర్, సాధిక్ పాషా, ఫారిద్ , చేన్నకేశ్వర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న అన్న శ్రీనివాసరావు

**ఖమ్మం అర్బన్, నవంబర్ 2 (ప్రభాతవార్త):**



అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం మహారాష్ట్ర రాష్ట్రంలో ప్రభుత్వ మానసిక వైద్యశాల నాగపూర్ ఒక 60 సంవత్సరాల మతి స్థిమితం లేని మహిళ కోలుకొని తన పేరు కోటమ్మ, తన ఊరు ఏడూళ్ల బయ్యారం అని తెలుపగా, వైద్యశాల సిబ్బంది అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుకు సమాచారం ఇవ్వగా, ఏడూళ్ల బయ్యారం లో ఉంటున్న మహిళ కుటుంబ సభ్యుల సమాచారం తెలుసుకొనగా సదరు మహిళ కోసం ఎన్నో చోట్ల వెతికి చనిపోయినది అనుకోని ఆశలు వదులుకుని ఇటీవల ఖర్మ కాండలు కూడా జరిపించారు. అన్నం శ్రీనివాసరావు తన సభ్యులతో ఖమ్మం నుండి నాగపూర్ కు రైలు లో వెళ్ళి నాగపూర్ ప్రభుత్వ మానసిక వైద్యశాల నుండి మహిళను తీసుకొచ్చి ఏడూళ్ల బయ్యారంలో ఉంటున్న కుమారుడు పుల్లయ్య, కుమార్తెలు ఆదిలక్ష్మి ్మ, సుభద్ర లకు అప్పగించడం జరిగింది. చనిపోయినది అనుకున్న తన తల్లినీ 10 సంవత్సరాల తరువాత చూసేసరికి కుమార్తెలు కన్నీటి పర్యమైనారు.

# గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 2 ప్రభాతవార్త:**



కార్తీక మాసం సందర్భంగా ట్రంకు రోడ్డులో గల శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో సత్యనారాయణ స్వామి పీఠం ఏర్పాటు చేసి 50 మంది జంట లు వ్రతాలను ఆచరించారు. పూజా సామాగ్రిని దేవాలయం వాళ్ళు ఏర్పాటు చేశారు నిష్టతో వ్రతాన్ని ఆచరించి ఫలహారాలను స్వీకరించారు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలతో దేవాలయం ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కార్తీక మాసంలో సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తే పుణ్యఫలమని పెద్ద ఎత్తున భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను జరిపించారు. ఈ కార్యక్రమంలో ఈవో చుండూరు రామకోటేశ్వరావు ఆలయ సిబ్బంది తోటకూరి వెంకటేశ్వరావు అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ, దాములూరి శర్మలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.




# ఎల్లాపురం గిరిజన గ్రామం సమస్యలు పరిష్కరించండి

**- జిల్లా కలెక్టర్‌ను కోరిన గిరిజన సంఘం నాయకులు**

**పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 2:**

మండలం పరిధిలోని ఎల్లాపురం గ్రామంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు గోగ్గల రామకృష్ణ దొర ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ పటేల్ కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ మండల పర్యటనలో భాగంగా ఎల్లాపురం గ్రామ ప్రజలు ఆదివాసీ నాయకులు ఆ గ్రామం ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ గ్రామం అనుకోని ఉన్న పెద్ద వాగు వర్షాకాలం వచ్చినప్పుడు ప్రతి సంవత్సరం వరదల వల్ల గ్రామం ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గతంలో 1976,1999 సంవత్సరలలో రెండు పర్యాయాలు గ్రామం అగ్ని ప్రమాదానికి గురై ఊరు మొత్తం కాలిపోవడం జరిగిందన్నారు. గ్రామం నుండి ప్రధాన రహదారికి చేరుకోవాలంటే సుమారు పది కిలోమీటర్ల దూరం ఉండి, సరైన రోడ్డు మార్గం లేక చాలా ఇబ్బందులకు విద్యా, వైద్య సేవలు అందక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలకు జిల్లా కలెక్టర్ ఇంటి స్థలాలు ఇవ్వాలని గ్రామస్తులు తమ గోడును విన్నవించుకున్నారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి గ్రామ ప్రజల సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను, కమిటీ సభ్యులు కొమరం నాగేశ్వరరావు, ఈసం సత్యనారాయణ పాల్గొన్నారు.






# భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

**- పథకం ప్రకారమే దాడి**

**- మంత్రులు నైతిక బాధ్యత వహించాలి**

**అశ్వాపురం, ప్రభాతవార్త, నవంబర్ 2:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మణుగూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తు అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూబిఆర్ఎస్ కార్యాలయంపై పక్కా ప్రణాళిక తోనే ప్రభుత్వ పెద్దల అండతోనే స్థానిక ఎమ్మెల్యే పాయం ప్రోత్సాహం తోనే ఈ దాడి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకత్వానికి ఈ దాడి అద్దం పడుతుందని, ఇది ప్రజా పాలన కాదు రాక్షస పాలన అని పార్టీ కార్యాలయంలో ఉన్న కార్యకర్తల మీద అమానుషమైన దాడి చేశారని, ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను, కొత్తగూడెం ను కాంగ్రెస్ ప్రభుత్వం హత్య రాజకీయాలకు, అరాచకాలకు అడ్డా చేసిందన్నారు. పొంగులేటి, బట్టి, తుమ్మల ముగ్గురు మంత్రులు ఖమ్మం ను మూడు ముక్కలాట ఆడుతూ, ఆగం పట్టిస్తూ 10 ఏళ్ల పచ్చగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను రక్త సిక్తం చేయడమే ప్రజా పాలన లక్ష్యమా అని, నిజంగా ఈ దాడి ప్రభుత్వ కనుసన్నల్లో జరగకపోతే తక్షణమే దాడిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, గెలుపు ఓటములనేది సహజమని ,ఈరోజు మీ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉండవచ్చు, అధికారం శాశ్వతం కాదు అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికారంలో లేనప్పుడు ఒకలాగా వ్యవహరించే తీరు సరికాదని, మీరే ఈ సంస్కృతిని ప్రోత్సహించుతున్నారు. మరో రెండు సంవత్సరాలలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, ఈ దాడులకు పాల్పడిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటామని, దాడికి ప్రతిదాడులు చేయటం బిఆర్ఎస్ పార్టీ సంస్కృతి కాదని, చట్టం ప్రకారం పోరాడుతామని, పద్ధతులు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి, కందుల కృష్ణార్జునరావు, సుదిరెడ్డి గోపిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, నక్కన బోయిన పాపారావు, చిలక వెంకటరామయ్య, మాజీ ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ, యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, భూక్య చందులాల్ చల్ల రాజేష్ , బొర్రా శ్రీను, భాగవతపు సతీష్ , శివారపు డాక్టర్ బాబు, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్లు, మహిళా నాయకులు యువజన నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర,జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 2:**

మండలం పరిధిలోని ఏడూళ్ళ బయ్యారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 8,9,10 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి బాలబాలికల అండర్17 కబడ్డీ పోటీలు, జనవరి నెలలో నిర్వహించనున్న జాతీయస్థాయి బాలుర కబడ్డీ పోటీలకు సంబంధించి ఏర్పాట్ల పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి జితేష్ వి పటేల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలో పర్యటించిన ఆయన క్రీడలు నిర్వహించే పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీల నిర్వహణకు చేపడుతున్న ప్రాంగణ నిర్మాణం, కోర్టుల స్థల వ్యవస్థాపన, వసతి, భద్రతా చర్యలతోపాటు మౌలిక సదుపాయాల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం అధికారులకు పరిశోధన చేస్తూ రాష్ట్ర స్థాయిలో జరగబోయే కబడ్డీ పోటీలు భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీలకు వేదికగా మారబోతున్నా నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతిష్టకు తగ్గట్టుగా నిర్వహణ కార్యక్రమాలు అత్యుత్తమ ప్రమాణాలతో నిర్వహించాలి అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు, అధికారులు, వీక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశమున్నందున సదుపాయాల విషయంలో ఎటువంటి లోపాలు ఉండకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. కబడ్డీ పోటీల నిర్వహణకు మొత్తం నాలుగు కోర్టులను ఏర్పాటు చేయాలని, కానీ వీక్షకుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ కంట్రోల్ దృష్ట్యా కోర్టులను సముచిత దూరంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రహరీ గోడను తాత్కాలికంగా తొలగించి పక్కనే ఉన్న అటవీ శాఖ నర్సరీ ప్రదేశాన్ని వినియోగించడం వలన స్థలం విస్తరించి, పోటీలు సౌకర్యవంతంగా నిర్వహించగలమని ఆయన సూచించారు. గ్రౌండింగ్ కోసం గ్రావెల్‌ను తక్షణమే సమకూర్చి పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్, నీటి సరఫరా, శానిటేషన్, ఆరోగ్య శిబిరం, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, పార్కింగ్ స్థలాలు, వాహనాల రాకపోకల నియంత్రణ, భద్రతా సిబ్బంది నియామకం వంటి అంశాలపై ప్రతి శాఖ సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆయన సూచించారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడా శాఖ, విద్యాశాఖ, పోలీసు శాఖ, పంచాయతీ రాజ్, విద్యుత్, అటవీ, ఆరోగ్య శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సమయానుకూలంగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట ఎంపీఓ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సమాధుల పండుగ

**ఇల్లందు అర్బన్, నవంబర్ 2, ప్రభాతవార్త:** ఈ లోకం విడిచి పరలోకానికి వెళ్లిన తమ కుటుంబ సభ్యులు, బంధువులను సమాధుల పండుగ రోజున కీర్తించటం క్రైస్తవుల ఆనవాయితీ. పిల్ల పాపలతో కలిసి సమాధులను అలంకరించి కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేయటం ప్రత్యేకత. ఆదివారం సాయంత్రం పట్టణంలోని బందెల మల్లయ్య కుంట ప్రాంతంలో గల సమాధుల వద్ద సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు సమాధులను విద్యుత్ దీపాలు కొవ్వొత్తులతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సమాధుల పండగ సందర్భంగా స్మశాన వాటిక విద్యుత్ దీపాలు వెలుగాయి. క్రైస్తవ సోదరులు నిర్వహించిన సమాధుల పండగ ప్రత్యేక ప్రార్థనలకు పలువురు పట్టణ ప్రముఖులు హాజరై పరలోకానికి వెళ్లిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన చేశారు. సమాధులను వివిధ రకాల పూలతో అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి తీర్చిదిద్దారు. సిఎస్ఐ చర్చి ఫాస్టేట్ చైర్మన్ రెవరెండ్ దైవ ప్రతాప్ మరియు గ్రూప్ చైర్మన్ రెవరెండ్ సునీల్ శ్రీధర్, బి. రాజేంద్ర బాబు అయ్యగార్లు, చర్చి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పండుగ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చర్చి సెక్రటరీ తోకల ఏసురత్నం, ట్రెజరర్ జయరాజు సంఘ పెద్దలు, సంఘస్తులు యువకులు పిల్లలు పాల్గొన్నారు.





# ఘనంగా కార్తీక వనమహోత్సవం

**బోనకల్, ప్రభాతవార్త :**



కార్తీక మాసంలో పూజలు, వన భోజనాలతో పుణ్యఫలం దక్కుతుందని ఆర్యవైశ్య మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారి పక్కన గల మామిడి తోటలో ఆర్యవైశ్య వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి శ్రీ రామచంద్రరావు, చింతకాని మండలం ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు నాగుబండి వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య కులస్తులు అన్నిరంగాల్లో ఆర్థికంగా ఉన్నవారే అధికంగా ఉన్నారని, అంతా ఐక్యమత్యంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఐక్యమత్యంగా ఉంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. అంతకుముందు వనంలో ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి ప్రతమ చేసి ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ తేనె వెంకటేశ్వర్లు ను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఉసిరి చెట్టును నాటారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలు, మహిళలు ఆధ్వర్యంలో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గుర్రం పూర్ణయ్య, వల్లపోతుల గోపి, రంగా జనార్దన్, చెన్నా సుధీర్, మిర్యాల రవి, తెల్లాకుల శ్రీనివాసరావు, కలవల బాబు, కొనతాలపల్లి నాగేశ్వరరావు, కటకం శ్రీనివాసరావు, బచ్చు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# ప్రజల్లో ఉనికిని కోల్పోతామన్న భయం కాంగ్రెస్‌కు కలిగింది

**- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**


**ఇల్లందు, నవంబర్, 2 ప్రభాతవార్త :**



ప్రజల్లో ఉనికిని కోల్పోతామన్న భయం కాంగ్రెస్‌కు కలిగి బీఆర్ఎస్ కార్యాలపై దాడులకు తెగబడుతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. ఆదివారం పినపాక నియోజకవర్గం మణుగూరు లోని బీ ఆర్ ఎస్ తెలంగాణ భవన్ పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల, జిల్లాకు జరుగుతున్న అన్యాయం పట్ల ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వం పై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, కాంగ్రెస్ వీటన్నింటినీ చూసి ఆందోళన చెంది దాడులకు తెగబడుతుందన్నారు. ఈనెల 7తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రావలసిన నిధులు దారి మళ్లించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలతో కాంగ్రెస్ దాడులు చేయించడం ఆ ప్రజాస్వామ్యకమన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు అసహనంతో పాటు విసుకు చెందిపోయారన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే స్పందిస్తున్న పోలీసులు బహిరంగంగా ప్రజలు భయాందోళన చెందే విధంగా దాడులు చేయిస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సరైనది కాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేంద్రాన్నే గడగడలాడించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్న బీఆర్ఎస్ పోరాట యోధులకు దాడులు చూసి భయపెట్టాలని చూస్తే దీటుగా సమాధానం చెప్పాల్సి వస్తుందన్నారు.

**- దాడులు చేస్తే తగిన రీతిలో సమాధానం చెబుతాం**

**- టిఆర్ఎస్ జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ**



కాంగ్రెస్ పార్టీ గుండాలు బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తే తగిన రీతిలో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ అన్నారు. ఆదివారం జేకే కాలనీలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో కాంగ్రెస్ పాలన పై జరుగుతున్న అసహనం, ప్రజా వ్యతిరేక కార్యక్రమాల పట్ల సమాధానం చెప్పుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం దాడులకు పూనుకుంటుందన్నారు. విచక్షణారహితంగా దాడులు జరిపి ఫర్నిచర్ ధ్వంసం చేసి, దాడిని కూడా చిత్రీకరించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తుంటే దాడులు చేసిన వారిని ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం రమేష్, ఖమ్మం పార్టీ రేణుక, దేవిలాల్ నాయక్, పరుచూరి వెంకటేశ్వర్లు, జెకె శ్రీను, డేరంగుల పోషం, కడగళ్ల నారాయణమ్మ, ఘాజి, మసూద్ రబ్, చాంద్ పాషా, నిఖిల్ ,రాజశేఖర్, శ్యామ్ ,గిన్నారపు రాజేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**- పోలీసులు చోద్యం చూస్తున్నారు**

**- బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్ రంగనాథ్**

చట్టాన్ని కాంగ్రెస్ గుండాలు తమ చేతుల్లోకి తీసుకొని యదేచ్ఛగా మణుగూరులోని బి ఆర్ ఎస్ కార్యాలయాన్ని తగలబెట్టడంతో పాటు ఫర్నిచర్ ను ధ్వంసం చేసిన పోలీసులు చోద్యం చూస్తున్నారని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఎస్ రంగనాథ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నల్ల కండువలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కార్యకర్తలను దౌర్జన్యంగా కొట్టి పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం అమానుషమైన చర్య అన్నారు. పోలీసులు వెంటనే దాడులకు పాల్పడిన నిందితులను గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బర్, నబి, మహేందర్, రవి, శ్రీను ,రాజేష్, వసంతరావు, మహేష్ ,ఇమ్రాన్, కిషన్, బాబా, రాంబాబు ,జలీల్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్‌ను పరామర్శించిన మడత

**ఇల్లందు, నవంబర్, 2 ప్రభాతవార్త :**

మాజీ కౌన్సిలర్ రవి నాయక్ ను ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. ఆదివారం పట్టణంలోని స్టేషన్ బస్తీలో నివాసం ఉంటున్న రవి నాయక్ కు గత మూడు రోజుల క్రితం మాతృవియోగం కలిగిందన్న సమాచారం మేరకు ఆయన స్వగ్రానికి వెళ్లి మడత పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రవి నాయక్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కోటగిరి రాజు, మామిడి శివ తదితరులు ఉన్నారు.



## ముందస్తు అరెస్టులు ప్రజాస్వామికం

**- బీఆర్ఎస్ నాయకులు వాంకుడోత్ ప్రేమ్ కుమార్**

**ఇల్లందు రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం ఆ ప్రజాస్వామికమని బి ఆర్ ఎస్ నాయకులు వాంకుడోత్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొమరారం గ్రామంలో పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడారు. పోలీసులు ఇన్ని జాగ్రత్తలు ముందుగానే తీసుకుని ఉంటే కార్యాలయాలపై దాడులు జరిగేవి కావన్నారు. ప్రభుత్వం అణచివేత ధోరణిని ప్రదర్శించడం మానుకోవాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలన పట్ల ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్క పౌరుడికి ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యమాలు, పోరాటాలు బీ ఆర్ఎస్ పార్టీకి కొత్తేమీ



కాదని, దాడులకు భయపడేది లేదన్నారు. ప్రజా సమస్యలపై పార్టీ ముందుండి పోరాటం సాగిస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తుందన్నారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు భూక్య దేవుల, బుర్రి ప్రవీణ్, గుడి పెళ్లి సుధాకర్, కాంపాటి కిరణ్ తదితరులు ఉన్నారు.

## శతాబ్ది ఉత్సవాలకు భారీగా తరలిరండి

**ఇల్లందు అర్బన్, నవంబర్ 2, ప్రభాతవార్త :**

సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు నియోజకవర్గంలో భారీగా తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ అన్నారు. ఆదివారం ఇల్లందు మండలంలోని రాజీవ్ నగర్ ఏరియాలో గడప గడపకు సిపిఐ కార్యక్రమంలో ప్రచారాన్ని విస్తృతం చేసి, విరాళాల సేకర కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ పేద గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బంధం నాగయ్య, మండల పట్టణ కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాస్, గుగులోత్ కృష్ణ, వడ్ల శీను,బసి పాక రవి, రాందాస్, ఆలెం రాఘవేంద్రరావు, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

**- అభివృద్ధి చేయలేక ప్రశ్నిస్తే దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్**

**టేకులపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త :**



మణుగూరు కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంను కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు ను ధ్వంసం చేయడం హేమమైన చర్యయని టేకులపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ ఖండించారు. టేకులపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు....బీఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు లేని సమయాన అదునుగా చూసుకొని ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ రౌడీ నాయకులు అరాచకాలు కి పాల్పడటం సిగ్గుచేటాని,జిల్లాలో పలు సమస్యలు పైన గలమెత్తి ప్రశ్నిస్తుంటే అభివృద్ధి చేయలేక దౌర్జన్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఏమ్మెల్యే లు ఉన్నా నిధులు తీసుకురాక అభివృద్ధి చేయక ప్రశ్నిస్తే దాడులకు పాల్పడటం మేనా ప్రజాపాలన అని, భవిష్యత్తు లో తగిన మూల్యం చెల్లించక తప్పదని, దీనిని ఖండించిన బీఆర్ఎస్ నాయకులను అధికార బలంతో అరెస్ట్ లు చేయడం సిగ్గుచేటని, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన వారిని తక్షణమే చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలనీ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి టేకులపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బానోత్ రామా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాలాది అప్పారావు, భూక్యాలాలు నాయక్, ఆమెడ రేణుక, ఆంగోతు లక్పతి, నానబాల బిక్షం, జర్పుల రాజు, కొండ బత్తుల శ్యాం, కొత్త చిట్టి రాజు, వాంకుడోత్ సందీప్, బి రాంబాబు పాల్గొన్నారు.

## దోపిడీ రహిత సమాజం కోసం అమరుల త్యాగాలు

**- సిపిఐ ఎంఎల్ న్యూడె మెక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు**

**ఇల్లందు రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త :**



దోపిడీ రహిత సమాజం కోసం అమరులైన వీరులు పోరాటాలు చేసి ప్రాణాలను అర్పించారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పంపు గూడెం, ఎల్లాపురం, మాణిక్యారం, మసివాగు గ్రామాలలో అమరవీరుల వర్ధంతి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం అమరవీరుల పోరాటం చేశారన్నారు. అమరవీరుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు పొడుగు నరసింహారావు, యాదాలపల్లి సత్యం, లక్షీ ్మనారాయణ, రాజయ్య, కోటమ్మ ,అంజన్న ,దామోదర్, రంగయ్య, లచ్చిరాం ,బాబురావు, లక్ష ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడిని ఖండిరచిన మెచ్చా

అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 2 (ప్రభాతవార్త): మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడినిఅశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతీవ్రంగా ఖండిరచారు. ఈ సందర్భంగా మెచ్చా ఆదివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూజిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు జిల్లాకు జరుగుతున్ననష్టాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన పోరాడుతుంటే తట్టుకోలేక కాంగ్రెస్‌గుండాలు పార్టీ కార్యాలయంపై దాడి చేశారని, ప్రశాంతంగా ఉన్న జిల్లానుబ్రస్టు పట్టించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందని అన్నారు.రాష్ట్రంలో



అరాచక పరిపాలన నడుస్తుందని, గత పదేళ్లలో ఎప్పుడు ఇలాంటి నీచపరిస్థితులు చూడలేదని కానీ కాంగ్రెస్ గద్దెనెక్కిన 2సంవత్సరాలలోనేరాష్ట్రం మొత్తం రౌడీ రాజ్యం నడుపుతూ సామాన్య ప్రజలు సైతం భయపడేపరిస్థితి నెలకొందని అన్నారు. దాడి జరిగే సమయంలో బిఆర్ఎస్ నాయకులు లేదాకార్యకర్తలు ఉండి ఉంటే వారిని హత్య చేసేవారని ఈ దాడికి కాంగ్రెస్‌ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేకపోతే వెంటనే దాడికి పాల్పడిన వారినిఅరెస్ట్ చేసి కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇలాంటిఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని లేకపోతే తీవ్ర పరిణామాలుఎదుర్కోవాల్సి వస్తుందని మెచ్చా హెచ్చరించారు.

## కుమ్మరి సంఘం వన సమారాధన



దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త :మండల పరిధిలోని మల్లారంలో ని సోమవారపు బంగారు పామాయిల్ తోటలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా శివుని పూజించి, ఉసిరి చెట్టు కింద భోజనాలు చేశారు. పిల్లల ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సరదాగా గడిపారు. అనంతరం పెద్దల సమక్షంలో కుమ్మరి సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోదం పురవు సాయి, ప్రధాన కార్యదర్శిగా చక్రపు మధు, ఉపాధ్యక్షుడిగా చక్రపు బాలాజీ, కోశాధికారిగా సోమవరపు ప్రతాప్, నాదెండ్ల నాగేంద్ర, శివ సాయిలతలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు ఇందారపు నరేంద్ర, సోమవారపు సూరిబాబు, రాజు, దరిపల్లి వెంకటనారాయణ, పాపారావు నరసింహారావు, సంఘ మహిళలు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వనంలో జనం ! కార్తీక సమారాధనకు పోటెత్తిన భక్తులు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అతిపురాతన శ్రీ వన దుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన కార్తీక వన సమారాధనకు భక్తులు పోటెత్తారు. 11వ వనదుర్గాంబికఆలయ వార్షిక ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఉదయం నుండి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానంలో ఉదయం 10 గంటల నుండి కార్తీక మాసవన సమారాధన





కార్యక్రమం నిర్వహించగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులుఅధిక సంఖ్యలో హాజరయ్యారు. నిర్వాహకులు అయ్యప్ప, భవానీ దీక్ష మాల దారులకు ప్రత్యేకంగా భిక్ష ఏర్పాటు చేశారు. ఆలయానికి భక్తులు పోటెత్తడంతోఅటవీమార్గంలో కొంత సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిరది. నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు లేకుండా పలు ఏర్పాట్లు చేశారు. అటవీ ప్రాంతం అంతభక్తజన సందోహంతో కిటకిటలాడిరది. భక్తులు ఆలయంలో దర్శించుకొని కార్తీక వనసమారాధనలో పాల్గొన్నారు.

## దమ్మపేటలో బిఆర్ఎస్ నాయకుల నిరసన



దమ్మపేట, నవంబర్ 2 (ప్రభాతవార్త: మణుగూరు బిఆర్ఎస్ కార్యాలయం జరిగిన దాడిని ఖండిస్తు మండల కేంద్రందమ్మపేట మండలంలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం నిరసన కార్యక్రమాన్నినిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మందలపల్లి ప్రధానరహదారిపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దాడి హేయమైన చర్య అని పేర్కొన్నారు. దాడికిపాల్పడిన వారిని కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్‌లు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 2 (ప్రభాతవార్త): మణుగూరులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంను కొందరు కాంగ్రెస్ నాయకులుధ్వంసం చేసిన విషయం తెలుసుకొని నిరసన చేయడానికి మణుగూరు బయలుదేరినఅశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులను స్థానిక పోలీస్‌లు అడ్డుకొనిఅరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఆదివారం చేపట్టిన అరెస్ట్ తీరునుఖండిరచిన మండల బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో రౌడీయిజాం పెరిగిందని,నాయకులు రౌడీ రాజ్యాన్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.




జిల్లాఅధ్యక్షులు రేగ కాంతారావు జిల్లాలోని మరుగున పడుతున్న అభివృద్ధి పనులనుకాంగ్రెస్ పార్టీ తప్పిదాలను ఖండిస్తు పార్టీకి పార్టీ నాయకులకు నిద్రలేకుండా చేస్తున్నారని అన్నారు. ఆ భయంతో ప్రజలలో వ్యతిరేకత పెరుగుతుందనిభయపడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ హేయమైన చర్యలకు పాల్పడుతున్నారని వారుతెలిపారు. రేగా లేని సమయంలో పక్కా ప్రణాళికతో ముందు వేసిన పథకం ప్రకారమేమణుగూరు పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. తక్షణమే ఈదుశ్చర్యకు పాల్పడ్డ వ్యక్తులను అరెస్ట్ చేసి తగు చర్యలు తీసుకుని మళ్ళీఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను కోరారు. అరెస్ట్ అయినవారిలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, యుఎస్‌ప్రకాష్‌రావు అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ,నరేంద్ర, నక్కా.రాంబాబు ఉన్నారు.

# నాయక పోడు కులస్తుల యువ గర్జన సభ

దమ్మపేట, నవంబర్ 2 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటలో నాయక పోడు కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం యువగర్జనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారి కులదేవతలతోదమ్మపేట ఎంపిడిఓ ఆఫీస్ దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి నెమలి పేటలో భారీబహిరంగ సభ నిర్వహించి మాట్లాడుతూ 1949లో నైజాం నవాబ్ హైదరాబాద్‌రాష్ట్రంలో నాయక పోడులుగా మనం ట్రైబల్ ఏరియాస్ రెగ్యులేషన్ నాయకపోడుతెగగా గుర్తించబడ్డాం అని అన్నారు. ఆ తరువాత క్రమేపి 1950 సంవత్సరంలోప్రకటించబడిన గిరిజన తెగల జాబితాలో గోండ్లలో కలపబడి గోండులకు ఉప తెగలుగామారిపోయాం కొత్తగా ఆంద్ అనే తెగను గిరిజన తెగలో చేర్చి నాయకుపోడు తెగనుగోండులో కలిపి చూపించారని అన్నారు. గోండు జాతిలో కలపడం వల్ల నాయక పోడుజాతి పూర్తిగా వెనుకబడి ఉన్నారని, అభివృద్ధికి నోచుకోలేదని, నాయక పోడుకులానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, సపరేట్




సీరియల్ నెంబరుకేటాయించడం వల్ల విద్యా వైద్యం ఉపాధి అందే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు కులస్తులు పాల్గొన్నారు.

# రైతులకు తుఫాను నష్టపరిహారం 30 వేలు ఇవ్వాలి

*వైరా రూరల్ నవంబర్ 2 (ప్రభాతవార్త)*

తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలకు ఎకరానికి 30000 వేలు అందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలడుగు సిపిఎం గ్రామ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి షేక్, మజీద్ బి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ గత రెండు మూడు నెలల నుంచి కురిసిన వర్షాలకు పెసర, మినుము, ప్రత్తి పంటలకు తీవ్ర నష్టం జరిగి రైతులు ఆర్థికంగా కోలుకోని స్థితికి వెళ్లారని అన్నారు. ఇప్పుడు మొంథా తుఫానుతో చేతికొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బ తినడంతో రైతులకు తీవ్ర నష్టం కలిగించిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయలు నష్టం పరిహారం రైతుకు ఏ మూలాన సరిపోదని అధిక పెట్టుబడులు పంటలకు పెట్టి తుఫాన్ వల్ల పూర్తిగా నష్టపోయారని అన్నారు. రైతుకు ఎకరం కు రైతుకు 30000 రూపాయలు, కౌలు రైతుకు 50 వేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పంట నష్టం 33!! నిబంధనను సడలించి రైతుకు నష్టపారవ పరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పత్తి, వరి ధాన్యానికి తేమశాతం చూడకుండా ప్రభుత్వమే తడిసిన పంటను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిపిఎం వైరా డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు, తుము సుధాకర్, మండల నాయకులు బాజోజు రమణ, ఎస్ శంకరయ్య, షేక్ రెహానా, షేక్ మోలాలి, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, రుద్రాక్షల నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావంతో నట్టేట మునిగిన పత్తి చేలు

## భారీగా నష్టపోయిన రైతులు

*కారేపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త*





ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతుల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది సింగరేణి మండలంలో మెట్ట పంటగా సాగు చేసిన పత్తి రైతుల పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారింది ఇటీవల తుఫాన్ ప్రభావం చే భారీగా కురిసిన వర్షాలతో కురుస్తున్నచేతికి అందిన పత్తి దెబ్బ తినడంతో ఏం చేయాలో రైతులకు అర్థం కావడం లేదు. మరోవైపు రెండు రోజుల్లో తుపాన్ వస్తుందని వార్తల క్రమంలో పత్తి రైతుల గుండెల్లో గుబులు రేపుతోంది. పత్తి పంట చేతికొచ్చిన సమయంలో వర్ష సూచన అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తోంది. సింగరేణి మండల వ్యాప్తంగా పత్తి సాగుపై రైతులు గత కొన్నేళ్లుగా అమితాసక్తిని చూపుతున్నారు. వ్యవసాయ అధికారుల అంచనాల ప్రకారం మండలంలో 15 వేల ఎకరాలకు పైగా పత్తి సాగు చేసినట్టు తెలుస్తుంది, ఇందుకు గాను రైతన్నలు లక్షలాది రుపాయల పెట్టుబడి పెట్టారు. రైతులు సాగు చేసిన పత్తిపంట ప్రస్తుతం చేతికొస్తోంది. మండలంలో ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కొంతమంది రైతులు పత్తిని తీసి విక్రయాలు చేస్తున్నారు. మరికొంతమంది పత్తిని తీస్తున్నారు. ఈ తరుణంలో వర్షాలు వస్తున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలపడంతో రైతన్నల గుండెల్లో గుబులు రేగింది. వర్షాలు కురిస్తే పత్తికాయలు మురిగిపోవడమేగాక, చేతికొచ్చిన పత్తి సైతం నాణ్యత తగ్గి, రంగు మారుతుందన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. దీంతో ఈ ఏడాది కూడా అతివృష్టి వల్ల తాము నష్టాలపాలవుతామోనన్న అనుమానాన్ని రైతన్నలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో వర్షాలు వస్తే నష్టమే బాధిత రైతుఈ సమయంలో వర్షాలు పడితే పత్తికాయలు మురిగిపోతాయి. పత్తి రంగు మారు తుంది. దీంతో మార్కెట్లో ధర రాక నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎకరా పత్తిపంట సాగు చేసేందుకు దాదాపు రూ. 25 వేల నుంచి రూ. 30వేల వరకు ఖర్చు వస్తుంది. పంటచేతికొచ్చే సమయంలో వర్షం కురిస్తే పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశాలు ఇవ్వని మాదారం గ్రామానికి చెందిన బుచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు

## ముస్సిపాలిటీలో అభివృద్ధి పనులు ప్రారంభించాలి

## మంజూరైన నిధులు సక్రమంగా ఖర్చు చేయాలి

## అన్ని వార్డులో సైడ్ డ్రైనేజ్ నిర్మించాలి.



*వైరా టౌన్ నవంబర్ 2 (ప్రభాతవార్త)*

సిపిఐ(ఎం) పోరాట ఫలితంగా వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరైన 15 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను ప్రభుత్వం, అధికారులు వెంటనే ప్రారంభించాలని, మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ(ఎం) సుందరయ్య నగర్ శాఖ 2 సమావేశం మాడపాటి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో సైడ్ డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షం పడ్డప్పుడల్లా మురుగు నీళ్లు నిలువ ఉండటం వలన అధిక దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. నిలిచిపోయిన మురుగు నీటిని మున్సిపాలిటీ అధికారులు తక్షణమే తొలగించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో అనేక ఆందోళన పోరాటాలు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో శాఖా కార్యదర్శి, పట్టణ నాయకులు గుడిమెట్ల మోహన్ రావు, మాడపాటి వెంకటేశ్వరరావు, సామినేని నరసింహారావు, భూక్యా విజయ, మాడపాటి సుజాత, మోదుగు నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి కి ఇమ్మడి ప్రచారం



*కారేపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త:*

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సింగరేణి మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆదివారం 162 వ డివిజన్ రహమత్ నగర్ లోని వీధులలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్టం అన్ని రంగాలలో ముందుకు పోతున్నాదని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పరిపాలన సాగు తోందని అన్నారు. నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలనికోరారు .కార్యక్రమంలో కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఎండి యాకుబ్ అలీ, గుగులోత్ సంతోష్, తొగర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామనామ ఏకాహం

*కామేపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*

రామకృష్ణాపురం శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవాల యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకు ని అవధూతేంద్ర భక్త మండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ బృందంచే సోమవారం ఉదయం నుండి రామ నామ ఏకాహం ను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ అమిరినేని వెంకటేశ్వర్లు ఆది వారం తెలిపారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు సహస్రదీపాలం కరణ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తమండలికి చెందిన బైరోజు శ్రీనివాసా చారి, భాగం రంగారావు, జర్పల రామారావు, పేరసాని సందీప్, మేకల రామారావు, జుజ్జూరి సత్యనారాయ ణ, పాల్గొన్నారు.




## పేద కళాకారుడికి బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ



*వైరా రూరల్ నవంబర్ 2 ప్రభాతవా*

వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన ప్రజా కళాకారులు మోదుగు గోవిందరావు కుఈ మధ్యకాలంలో వైరా వైష్ణవి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చేతులు కాళ్లకు తీవ్రమైన దెబ్బలు తగిలాయి , పేద కళాకారుడికి బోడెపూడి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో సిపిఎం ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు ..సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంఅందించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, తూము సుధాకర్, మండల నాయకులు బాజోజి రమణ, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, రుద్రాక్షమాల నరసింహ చారి, సిపిఎం పాలడుగు గ్రామ కార్యదర్శి మజీద్ బి, షేక్ రెహానా, యన్, శంకరయ్య, షేక్ మోలాలి తదితరులు పాల్గొన్నారు

## మణుగూరు పార్టీ కార్యాలయం దహనం చేసిన ఘటనపై బానోతు మంజుల మదన్‌లాల్ ఆగ్రహం.

*ఏన్కూరు, అక్టోబర్ 02, ప్రభాత వార్త*



:భద్రాద్రికొత్తగూడెం జిల్లా..పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా గద్దెను ధ్వంసం చేసి..కార్యాలయం భవనం మీద దాడి చేసిన ఘటనపై బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మంజుల మదన్లాల్ ఆగ్రహం వ్యక్తము చేశారు. పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేశారని తీవ్ర స్థాయిలో ఆమె మండిపడ్డారు. ఈసందర్భంగా బానోతు మంజుల మదన్లాల్ మాట్లాడుతూ..పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి.. ఫ్లెక్సీలు చింపి..ఫర్నిచర్ ధ్వంసం చేసి నిప్పు పెట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీరును త్రీ వంగా ఖండిస్తున్నామని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో గూండాల రాజ్యం..రౌడీయిజం పెరిగిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో ప్రతి చోటా రౌడీల రాజ్యం నడుస్తోందని..అరాచకత్వం కొనసాగుతోందని..దీనికి చరమగీతం పాడే రోజు దగ్గర లోనే ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ శ్రేణు లు బీఆర్ఎస్ కార్యాలయంపై.. బీఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులు చేశారని ఆ మె ఆరోపించారు. ఇలాంటి దాడులు చేస్తే సహించబోమని ఆమె హెచ్చరించారు.

## పుల్లమ్మ దశ దినకర్మకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

*ఏన్కూరు, నవంబర్ 02, ప్రభాత వార్త*




:మండల కేంద్రమైన ఏన్కూరు గ్రామానికి చెందిన యంగళ నరేష్ వారి నాయనమ్మ యంగళ పుల్లమ్మ ఇటీవల మృతి చెందారు. యంగళ పుల్లమ్మ దశ దినకర్మకు బీఆ ర్ఎస్ పార్టీ నాయకులు హాజరై యంగళ పుల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. వా రి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ దిశా కమిటీ స భ్యులు బాదావత్ బాలాజీ, మాజీ ఎంపీటీసీ..బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసిరె డ్డి వెంకటేశ్వర్లు, పూర్ణగంటి నాగరాజు, ఎస్ కే ఖాసిం, డాన్ శ్రీను, మేడా వెంకట్, అజ్మీర రైలు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో వంగవీటి మోహన్ రంగ విగ్రహం..

## - విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట

## - పేద ప్రజల కోసం పోరాడిన వ్యక్తి వంగవీటి: ఎమ్మెల్యే

సత్తుపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త :





సమాజంలోని అట్టడుగున జీవిస్తున్న బడుగు బలహీన వర్గాల,పేద ప్రజల కోసం చివరి నిమిషం వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి వంగవీటి మోహనరంగా అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారి వద్ద సుమారు 7 అడుగుల ఎత్తులో మున్నూరు కాపు సంఘం ,వంగవీటి మోహన్ రంగా యూత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వంగవీటి మోహన్ రంగ కాంస్య విగ్రహాన్ని ఆయన తనయుడు మాజీ ఎమ్మెల్యే వంగవీటి కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ రాజకీయ పార్టీలకు అతీతంగా పేద ప్రజల అభ్యున్నత కోసం పనిచేసిన బెజవాడ బెబ్బులిగా, వెలుగొందిన మహనీయుడని, ఆమె కొనియాడారు. సత్తుపల్లి పట్టణంలో వంగవీటి మోహన్ రంగ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం, వంగవీటి మోహన రంగా యూత్ సభ్యులకు ఆయన తనయుడు వంగవీటి రాధా, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఏ ఆశయం కోసం అయితే ఆనాడు వంగవీటి మోహన్ రంగ పనిచేశారో నేడు ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు యువతకు పిలుపునిచ్చారు. వంగవీటి మోహనరంగావిగ్రహావిష్కరణకు ముందుగా పట్టణంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, తోట గణేషు, మాధురి మధు, తదితరుల ఆధ్వర్యంలో మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేలు, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్, భద్రాద్రి కొత్తగూడెం గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు పసుపులేటి వీరబాబు, స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా ప్రజల కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, తోట గణేష్, మాధురి మధు, కని శెట్టి నరసయ్య, పారా నాగేశ్వరరావు, పగడాల మంజుల, వ్యాసా యుగంధర్, సిహెచ్ విప్లవ కుమార్, బి శ్రావ్య, మున్నూరు కాపు లెజెండ్ లీడర్స్ సత్తుపల్లి మున్నూరు కాపు పుర ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు. అనంతరం తోట గణేష్ ,తోట సుజలా రాణి, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కులస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.

# తుఫాన్ వాత... రైతన్నగోస

## తడిసిముద్దయిన వరి ధాన్యం

## నేలకొరిగిన కూరగాయ పంట

## రైతన్నకు సహాయం అందేనా...!

భీమదేవరపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త:









తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని కుదిపేసిన మెంతా తుఫాను రైతన్నకు వాతగా మిగిలింది. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక వర్షపాతం నమోదైన బీమదేవరపల్లిమండలంలో రైతాంగాన్ని అతలాకుతలం చేసి రైతు గోసకు కారణమైంది. మండల పరిధిలోని గ్రామాలలో కోతకు వచ్చిన వరి పంట నేలకొరిగి నీటిలో మునిగి , కోసిన వరి ధాన్యం తడిసి నీటిలోముద్దయి రైతును దుఃఖసాగరంలో ముంచింది. వ్యవసాయ అధికారుల సర్వే ప్రకారం 7000 ఎకరాలకు పైచిలుకే వరి ధాన్యం నాశనం అయ్యిందని తెలుపుతున్నారు. కూరగాయ వంటలైనా టమాటా ,వంకాయ ,గుమ్మడి, నీట మునిగి రైతును కోలుకోలేని దెబ్బ తీసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని తెలంగాణ రైతంగానికి నష్టపరిహారం చెల్లించి సహకరించాలని రైతన్నలు కోరుకుంటున్నారు. మండలంలోని బుల్లోడు పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోనెల సంపత్ సంబంధించిన 250 బస్తాల వరి ధాన్యం నీటిలో మునిగి వరదలో కొట్టుకొని పోవడం వల్లతీవ్ర నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గ్రామాలకు కూరగాయలను నిత్యం అందిస్తూ రోజుకు 20 మంది కూలీలకు ఉపాధి కల్పిస్తూ ఆసరాగా నిలిచిన ఉషా కోయిల ప్రకాష్ వంగ, టమాటా ,గుమ్మడి, మునిగే, బీరకాయ, పది ఎకరాల కౌలు భూమిలో కూరగాయలు పంట పండిస్తూ ఉండగా తుఫాన్ దాటికి 15 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారాన్ని రైతన్నలకు త్వరితగతిన అందించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు

# కాకతీయ మెగాటెక్స్ టైల్ పార్క్ ను సందర్శించిన కలెక్టర్

వరంగల్/గీసుగొండ నవంబర్ 2 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద నీరు చేరిన పరిస్థితిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టెక్స్టైల్ పార్క్ వద్ద నాలాను, రాళ్ళమాటు చెరువు మత్తడిని పరిశీలించారు. టెక్స్టైల్ పార్క్ పరిసరాలను, వర్షపు నీరు నిల్వలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాళ్ల మాడు చెరువు, పార్కు కు పై భాగంలో బొల్లి కుంట, సంగెం గ్రామాల నుండి వరద నీరు ప్రవహించి టెక్స్టైల్ పార్క్ లో చేరినట్టు అధికారులు వివరించారు. పరిశ్రమల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా నాలా రిటేనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టుటకు చర్యలు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సంగెం మండలానికి వెళ్లే రహదారిలో కల్వర్టును బలోపేతం చేయుటకు మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ సునీత, ఆర్ అండ్ డిఈ, డీఈ వేణు, తాహసిల్దారులు రియాజుద్దీన్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.





# ఘనంగా క్రైస్తవుల సకల ఆత్మల సంస్మరణ దినం

కల్లూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:



కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి ఆర్ సి ఎం చర్చి పరిధిలో కతోలిక క్రైస్తవులు ఘనంగా ఆదివారం సకల ఆత్మల సంస్మరణ దినమును ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సమాధుల స్థలాలలో మత గురువులు వినయ్, తోమాస్ లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు బోధిస్తూ మరణం ఒక వరమేనని, మరణం తర్వాత వెంటనే దేవుడు మనకు ప్రత్యేక తీర్పు తీరుస్తారు అప్పుడు ఇహలోక జీవితంలో మనం చేసిన క్రియలను బట్టి మనకు ప్రతిఫలము దేవుడిస్తాడని ఆయన తెలిపారు. అన్ని జన్మలలో మానవజన్మ ఉన్నతమైంది ఎన్ని కష్టాలు బాధలు అనిపించిన మరణం తప్పడం లేదని తెలిసి ప్రతి మనిషి ఆవేదన పడుతుంటాడు మరణం ఎప్పుడు వస్తుందో ,ఎలా వస్తుందో ఎలా చనిపోతామో ,ఎవరికీ తెలియదు మానవుడు తనకున్న జ్ఞానంతో చాలా విషయాలు తెలుసుకోగలుగుతున్నాడు కానీ మనిషిలో జీవం ఎలా వస్తుందని మరణం తర్వాత ఎక్కడికి పోతాడని మాత్రం ఎవరు తెలుసుకోలేకపోతున్నారు. ఏది ఏమైనా మనిషి ఎలా జీవించినా మరణం తథ్యం. కతోలికులు మాత్రం జీవన్మరణాలకు దేవుడే కారకుడని దేవుని నుండి వచ్చిన మనం తిరిగి దేవుని చేరాలని కోరుకుంటాము. పెద్ద కోరుకొండి విచారణ పరిధిలోని చెన్నూరు, ఎర్రబోయినపల్లి, చిన్న కోరుకొండి, టివెంకటాపురం, పెద్ద కోరుకొండి, కిష్టారం, గ్రామాలలో మరణించిన వారికోసం ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ భూలోకంలోకుటుంబాలలో జీవించినంత కాలం గత స్మృతులు తీపి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూ దేవుని ప్రార్థించుకున్నారు. ఈ కార్యక్రమాలలో కన్యాస్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు, సంఘస్తులు, యువతి యువకులు ,మరియ దళ సభ్యులు ,విశ్వాసులు పాల్గొన్నారు.



# మన గుడి ప్రత్యేక కార్యక్రమం

కల్లూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:



కల్లూరు లోని అంబేద్కర్ నగర్ నందు ఆదివారం మాల దాసుల ఆధ్వర్యంలో మనగుడి కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని మాలదాసుల సంఘం తెలిపారు. దళితుల్లో హిందూ మతం యొక్క గొప్పతనం వ్యాపింప చేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమాల ద్వారా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర మాలదాసుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు నంబూరి కనకదుర్గ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ దాస్, శ్రీనివాస్, చింతలపూడి కృష్ణ, గుంటక ఉపేంద్ర, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అసమర్థ పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

## బిజేపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు





*నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*
రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం అసమర్థ పాలన సాగిస్తుందని బిజేపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆదివారం రాజారాంపేట, బైరవునిపల్లి తదితర గ్రామాలలో తుపాన్ కు దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. రైతులను సాగు వివరాలు, పెట్టుబడులు, పంట నష్టం తదితర వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం, స్థానిక విలేకరులతో నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం పట్టించుకుని తక్షణ ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య సమన్వయం లేదని అన్నారు. దీని వలన పాలన అసవ్యసంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి పాకిస్తాన్ దేశం పై ఉన్న ప్రేమ రైతుల పట్ల లేదన్నారు. దెబ్బతిన్న పంటలను అధికారులు క్షేత్ర స్థాయిలోకి రాకుండా కాకి లెక్కలుతో నష్టం అంచనా వేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పెద్ద ఎత్తున నష్టం జరిగితే కేవలం అన్ని పంటలు కలిపి 62 వేల ఎకరాల మాత్రమే నష్టం జరిగిందని అధికారులు నివేదికలు తయారు చేయటం సరికాదని అన్నారు. జిల్లాలో దాదాపు 90 వేల ఎకరాలలో పంట నష్టం వాటిల్లినట్లు ఆయన చెప్పారు. భీమా అమలు చేయకపోవటం వలన రైతులకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడ అమలు చేయటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలకు కమీషన్ పై ఉన్న ప్రేమ రైతుల పై చూపటం లేదని అన్నారు. ఎకరానికి రూ.25 వేల వరకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. తడిసిన ధాన్యంను ఎలాంటి కొర్రిలు . లేకుండా కొనుగోలు చేయాలని అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని చెబుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయలేని స్థితిలో ఉందని ఆయన ఆరోపించారు. రైతులకు ఇవ్వాల్సిన బోనస్ వెంటనే అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, రవి రాథోడ్, షేక్. షరీఫుద్దీన్ , సుబ్బారావు, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు, మల్లేల గోవిందరావు. బాజా రామకృష్ణ, కందరబోయిన వెంకటరమణ, సయ్యద్ మెహినుద్దీన్, కందరబోయిన గోపి. కొండా హర్షవర్ధన్, తంగెళ్ల సతీష్, బాణోత్ శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి.

*.సత్తుపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త*



తన పొలంలోనిపామాయిల్ గెలలను ట్రాక్టర్ పై తోలుకొని ఫ్యాక్టరీలో దించి తిరిగి ఇంటికొస్తున్న సమయంలో మండల పరిధిలోని తాళమడ సమీపంలో శనివారం రాత్రి ఆగి ఉన్న ట్రాక్టర్ను లారీ డీ కొట్టడంతో తీవ్ర గాయాలు పాలైనరైతు మృతి చెందిన సంఘటన జరిగింది. 108, సిబ్బంది, గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన తుమ్మూరు ఉమామహేశ్వర్ రెడ్డి తన పామాయిల్ తోటలోని గెలలను కోసుకొని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో పామాయిల్ గెలలనుఅన్లోడ్ చేసుకుని తిరిగి నారాయణపురం ఇంటికి వస్తుండగా తాళ్లమడ సమీపంలో రాగానే డీజిల్ అయిపోవడంతో ఓ పక్కకు తీసి ట్రాక్టర్ను ఆపి ట్రాక్టర్లో డీజిల్ పోస్తుండగా అశ్వరావుపేట వైపు నుంచి వెనక భాగంగా వచ్చి ట్రాక్టర్ను లారీ ఢీకొట్టడంతో రైతు ఉమామహేశ్వర్ రెడ్డి కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వటంతో సిబ్బంది హుటా హుటిన వచ్చి గాయపడిన ఉమామహేశ్వర్ రెడ్డిని ప్రాథమిక చికిత్స సిబ్బంది చేసినప్పటికీ పరిస్థితి విషమించటంతో ఉమామహేశ్వర్ రెడ్డి చనిపోయినట్టు సిబ్బంది తెలిపారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సామాజిక సేవలను మరింత ముమ్మరం చేయాలి

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ తోట



*'నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*
సామాజిక సేవలను వాసవి క్లబ్ మరింత ముమ్మరం చేయాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ తోట శ్యాంప్రసాద్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు వాసవి క్లబ్స్ ప్రముఖులు కొత్త రమేష్ ,శారదదేవి దంపతులు, తెల్లాకుల అశోక్ ,జయశ్రీ దంపతులు ప్రాంతీయ సదస్సు లు నిర్వహించారు. ఈ ఈ సదస్సులకు ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ తోట శ్యాంప్రసాద్, ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ యర్రం సుజాత, ఇంటర్నేషనల్ డైరెక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాసులు హాజరైనారు. సదస్సు పరిశీలకులుగా దారా నరసింహారావు, దారా మల్లికార్జునరావు వ్యవహరించారు. కొత్త రమేష్, శారదాదేవి దంపతులు సభాధ్యక్షులుగా వారి రీజియన్ లో ఉన్నటువంటి కపుల్స్ నాయకునిగూడెం, పాలేరు, కూసుమంచి, 2020 నెలకొండపల్లి, కపుల్స్ నేలకొండపల్లి, శ్రీకన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం సంవత్సరకాలంలో చేసినటువంటి కార్యక్రమాలను బ్యానర్ ప్రజెంటేషన్ రూపంలో క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, మెంబర్స్ అందజేశారు, వారిలో శ్రీకన్యకా పరమేశ్వరి అధ్యక్షురాలు కొత్త శారదాదేవికి శ్రీవాసా లక్ష్మీ శ్రీ వైభవ్ సూపర్ బెస్ట్ అవార్డ్స్ అందజేశారు. జోన్ చైర్మన్ అత్తులూరి నాగలక్ష్మి శ్రీ కి సూపర్ బెస్ట్ అవార్డు అందజేశారు. మిగిలిన వారికి బెస్ట్ క్లబ్ అవార్డ్స్ అందజేశారు.తెల్లాకుల జయశ్రీ అశోక్ ప్రాంతీయ సదస్సులో వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి , 2023 నేలకొండపల్లి, వనిత భక్త రామదాస్ నేలకొండపల్లి, వాసవి క్లబ్ ముదిగొండ ఈ ఐదు క్లబ్స్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు ఈ సంవత్సర కాలంలో చేసినటువంటి కార్యక్రమాలను బ్యానర్ ప్రజెంటేషన్ రూపంలో అందజేశారు. వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, వాసవి క్లబ్ 2023 అధ్యక్షులు బోనగిరి రామశేషయ్యలకు తరుణ్ గౌతమ్ సూపర్ బెస్ట్ అవార్డులు అందజేశారు. అలాగే భక్త రామదాసు అధ్యక్షురాలు కొత్త నవ్యకు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు. మిగిలిన వారికి జనరల్ ప్రాంతీయ సదస్సు అవార్డులు అందజేశారు. దోసపాటి ఉషారాణి కి తరుణ్ గౌతమ్ సూపర్ బెస్ట్ జోన్ చైర్ పర్సన్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన సభాధ్యక్షులను ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరావు అభినందించారు. అవార్డు గ్రహీతలకు వారు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఏడాదికి సంబంధించి పర్మినెంట్ ప్రాజెక్టులను చేయాలని వారు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు మద్దులపల్లి విద్యార్థిని చరితశ్రీ ఎంపిక...

*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వా*



ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆటల పోటీల్లో మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన మాదరబోయిన చరితశ్రీ బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. చరితశ్రీ ఖమ్మం నగరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతుంది. అండర్14 బ్యాడ్మింటన్ పోటీల్లో చరితశ్రీ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఇది మూడోసారి. ఈ సందర్భంగా చరితశ్రీ ని పాఠశాల ఉపాధ్యాయులు, మిత్రులు, బంధువులు అభినందించారు

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వడ్డే జగన్ మోహనరావు నియామకం



*నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*
తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం గ్రామానికి చెందిన వడ్డె జగన్ మోహనరావును నియమించారు. ఈమేరకు ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్లా రామిరెడ్డి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వడ్డీ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో జేఏసీలో చోటు కల్పించిన కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల సాధనలో శక్తి వంచన లేకుండా పని చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఉద్యమంను బలోపేతం చేస్తానని అన్నారు. అదే విధంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో జేఏసీ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు ఇచ్చినందున ప్రచారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రతినిధులు మాదాసు శ్రీనివాసరావు, వడ్డెబోయిన బాబు, మేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనభోజనం మహోత్సవం

*నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*



కార్తీక మాసంను పురస్కరించుకొని భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ సొసైటీ సభ్యులు కుటుంబ సభ్యులతో ఆదివారం నేలకొండపల్లి సమీపంలోని బౌద్ధ స్తూపం వద్ద వనభోజన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఉసిరి చెట్టు వద్ద మహిళలు పూజలు చేశారు. అలాగే, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి వెంకటరామారావు, కార్యదర్శి సెక్రెటరీ గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, సభ్యులు పాలడుగు పూర్ణచందరరావు, తెల్లగొర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*కూసుమంచి, నవంబర్ 2 (ప్రభాతవార్త) :*



జక్కేపల్లి సొసైటీలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం జిల్లా సహకార అధికారి గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంతా దళారులను ఆశ్రయించకుండా.. కొనుగోలు కేంద్రంలో తమ ధాన్యం విక్రయించి, ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జక్కేపల్లి సొసైటీ అధ్యక్షులు నలబోలు చంద్రారెడ్డి, పాలకవర్గ సభ్యులు, అసిస్టెంట్ రిజిస్టార్ దశరథ రామ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, గ్రామ నాయకులు పెదవీటి శ్రీనివాస్ రెడ్డి, రామిని అనంత రామిరెడ్డి, కొత్త నరేందర్ రెడ్డి, కొరివి వెంకటరత్నం, యాస విష్ణువర్ధన్ రెడ్డి, కొత్త ముకుందరెడ్డి, కొత్త అనంతరెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, కొత్త సత్యనారాయణరెడ్డి, కళ్లెం అంజిరెడ్డి, పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ వర్సెస్ వైస్ ప్రిన్సిపాల్!



**విద్యార్థుల పట్ల వివక్ష**

**పూర్తి కానీ 10 సిలబస్**

**వార్షిక పరీక్షల సమీపిస్తున్న వేళ విద్యార్థుల్లో గుబులు**

**ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ విధులకు డుమ్మా.. రిజిస్టర్లో సంతకాలు**

**ప్రశ్నార్థకంగా విద్యార్థుల జీవితాలు ?**

**ఇల్లందు టౌన్, నవంబర్ 2, ప్రభాతవార్త:**

గ్రామీణ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన ఈఎంఆర్ఎఫ్ (ఎమ్ఆర్ఎస్) స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులు భయంతో కూడిన అనిశ్చితిలో తెలియాడుతున్నారనే వార్తలు ఉన్నాయి. విద్యార్థి భవిష్యత్తుకు కీలకమైన టెన్త్ బోర్డు పరీక్షలు దగ్గరపడుతున్న తరుణంలో మ్యాథ్స్ సబ్జెక్ట్ సిలబస్ పూర్తి కాకపోవడం గమనార్హం, పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ లు తరచూగా దుమ్మాకొడుతూ మోసాలు చేస్తూ రిజిస్టర్‌లలో తప్పుడు సంతకాలు పెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి లేకపోలేదు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతుంటే అధికారుల నుంచి వ్యంగ్య సమాధానాలు మాత్రమే వస్తున్నాయనే విమర్శలు లేకపోలేదు. విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లకు బాధ్యత లేకపోతే పిల్లల కలలు కేవలం కలలుగానే మిగిలిపోతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్ట్‌లో గత ఆరు నెలల్లో కేవలం 6 చాప్టర్లు మాత్రమే పూర్తి చేయబడ్డాయని పక్కా సమాచారం. మిగిలిన 6 చాప్టర్ల సంగతి దేవుడికి తెలుసు అన్నట్టుగా ప్రిన్సిపల్, సిబ్బంది వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బోర్డు పరీక్షలకు మిగిలిన కేవలం రెండు నెలల్లో అసంపూర్తి సబ్జెక్ట్‌ను ఎలా పూర్తి చేస్తారని అడిగినప్పుడు, ప్రిన్సిపల్ రెండు నెలల్లో పూర్తి సబ్జెక్ట్ కంప్లీట్ చేస్తాం అని వ్యంగ్యంగా సమాధానం ఇచ్చారని, తర్వాత తనకు ఇష్టమైన ధోరణిలో మాట్లాడారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ సెలవుల్లో ఉన్నప్పటికీ విధుల్లో ఉన్నట్టుగా రిజిస్టర్‌లలో సంతకాలు చేస్తున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మరోవైపు వైస్ ప్రిన్సిపల్ కామర్స్ సబ్జెక్ట్‌ను కూడా పూర్తి చేయలేదని విద్యార్థులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఈ అసంపూర్తి సిలబస్ వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారనేది వాస్తవం. తమ పిల్లలు రాత్రంతా మ్యాథ్స్ చాప్టర్లు చదువుతూ బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్నారని, టీచర్లు సెలవుల్లో తిరుగుతుంటే ఎలా ముందుకు వెళ్తారని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు పూర్తికాని సిలబస్ నీ త్వరితగదన పూర్తి చేసి మరో మారు రివిజన్ చేయించాలని, విధులు, విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సి పాల్ మధ్య కొనసాగుతున్న అంతర్గత కలహాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉన్నతాధి కారులపై ఎంతైనా ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు.



# ప్రజల సౌకర్యార్థం భద్రాచలం, కొత్తగూడెంలో ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త:**

జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు. జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు - భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు - భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# వానొస్తే చాలు.. ఇక్కడ వాగులన్నీ భయపెడుతున్నాయ్..





**పాపకొల్లు టూ ఎలకలొడ్డు రోడ్ అత్యంత ప్రమాదకరం ..**

**ఒక్కోసారి పెద్దవాగు, గండిరేవుల వరద ఉగ్రరూపం..**

**మారుమూల పల్లె ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 2:**


పూర్వం నుంచి కాలానుగుణంగా వాతావరణ పరిస్థితులు మారుతుంటాయి.. కానీ కొన్నేళ్లుగా కాలాలు కూడా తమ వాస్తవ స్వరూపాలను ఎప్పటికప్పుడు మార్చుకుంటున్నాయి.. ఎప్పుడు వానొస్తదో, ఎండొస్తదో, చలి వస్తదో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. అప్పట్లో వానాకాలంలో గట్టి వాన వస్తేనే వాగులు, వంకల్లో వరద పొంగి పొర్లేది.. గత రెండేళ్ల కాలంగా ఎప్పుడు పడితే అప్పుడే భారీ వర్షం కురుస్తోంది. గతంలో వర్షాకాలంలో ఏడాదికి ఒకటి రెండు సార్లు మాత్రమే పెద్దవాగు, తుమ్మల వాగులకు గట్టిగా వరద వచ్చేది. ఇప్పుడు ఏడాదికి నాలుగైదు సార్లు భారీ వర్షాల కారణంగా వాగులకు వరద ఉగ్రరూపం దాలుస్తోంది. వాగుల పరివాహక ప్రాంతమంతా జలమయం అవుతుంది. దీని కారణంగా మండల పరిధిలోని పాపకొల్లు నుంచి అన్నారుపాడు, గుండ్లరేవు, రాంపురం, ఎలకలొడ్డు వరకు రోడ్డు దాదాపు పది కిలోమీటర్ల మేర అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు మార్గం మధ్యలో ఉన్న పెద్దవాగు, ఎలకలొడ్డు సమీపంలో ఉన్న గండిరేవు వాగుల వరద ఉగ్రరూపం దాల్చుతుండడంతో మారుమూల పల్లె ప్రజల రాకపోకలకు తీవ్ర సౌకర్యం ఏర్పడుతుంది. గుండ్లరేవు వద్ద పెద్దవాగుపై పాతికేళ్లనాడు నిర్మించిన వంతెన శిథిలదశకు చేరుకుంది. పెదవాగు వరద ఉధృతి కారణంగా ఒక్కోసారి వంతెన కొట్టుకు పోతుందేమోనని ఆ ప్రాంత ప్రజలు భయపడుతున్నారు. రాంపురం, ఎలకలొడ్డు గ్రామాలకు చెందిన రైతుల వ్యవసాయ భూములన్నీ పోలారం చెరువు ప్రాంతంలోనే ఉన్నాయి. రైతులు అందరూ వ్యవసాయ పనులకు వెళ్లాలంటే కచ్చితంగా గండిరేవు వాగును దాటి వెళ్లాల్సి వస్తుంది. చిన్నపాటి వర్షం కురిసినా గుట్టలపై నుంచి వరద పెద్ద శబ్దం చేసుకుంటూ వేగంగా దిగువకు పరవళ్ళు తొక్కుతూ ఉంటుంది. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు, రైతు కుటుంబాలు, కూలీలు పొలాల్లో ఉన్న సమయంలో భారీ వర్షం కురిస్తే గండిరేవు వాగును దాటలేక, ఇళ్లకు చేరుకోలేక పొలాల్లోనే రాత్రంతా ఉంటూ వాళ్లు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఇటీవల కొద్ది రోజుల క్రితం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అదే సమయంలో పొలంలో ఉన్న రైతులు, కుటుంబ సభ్యులు పిడుగుపాటుకు గురై పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డారు. అప్పుడు పిడుగుపాటుకు గురై ప్రణాపాయ స్థితిలో ఉన్నారనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు గండిరేవు వాగును దాటించడానికి నానా కష్టాలు పడ్డారు. అంతకుముందు రెండేళ్ల క్రితం గండిరేవు వాగుకు వరద పోటెత్తడంతో రాత్రి సమయంలో దాదాపు 200 జీవాలు, కాపరులు అటవీ ప్రాంతంలో ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసు కున్న అప్పట్లో పని చేస్తున్న ఎస్ఐ రాణా ప్రతాప్ తన సిబ్బందితో కలిసి రాత్రి సమయంలో వాగు వద్దకు చేరుకొని జీవాల తోపాటు కాపర్లను వాగు దాటించి కాపాడారు. ఈ ఏడాది వాగు వరద కారణంగా గండిరేవు వాగుపై నిర్మించిన లో లెవెల్ వంతెన పూర్తిగా ధ్వంసం అయింది. అన్నారుపాడు, గుండ్లరేవు గ్రామాల వద్ద పెద్దవాగు ఎలకలొడ్డు సమీపంలోని గండిరేవు వాగుపై వంతెన నిర్మాణాలతో పాటు అస్తవ్యస్తంగా తయారైన తారు రోడ్డుకు కూడా తక్షణమే మరమ్మత్తులు జరిపించేందుకు జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పల్లె ప్రజలు కోరుతున్నారు

# బంగారు భవిష్యత్తుకు..సెల్ ఫోన్ సంకెళ్లు

**.గంటల తరబడి సోషల్ మీడియాకి అంకితమవుతున్న చిన్నారుల భవిష్యత్తు.కాలాన్ని వృథా చేస్తున్న లక్ష్యాన్ని మర్చిపోతున్న వైనం.మంచి.. చెడు ఆలోచించకుండా పోస్టుల షేరింగ్ల పైన దృష్టి.పిల్లల్ని తల్లిదండ్రులు ఒక కంట కనిపెట్టాలి. ఆధునికత తెచ్చిపెట్టిన అరుదైన బలహీనత.**







*ఏన్కూరు,నవంబర్ 02, ప్రభాత వార్త :*

నేటి ఆధునిక యుగములో సమాచార విప్లవాన్ని సృష్టించిన మాధ్యమాలే జీవితాల ను నాశనం చేసేందుకు కారణమవుతున్నాయి.ఈ తరం సామాజిక మాధ్యమాలకు బానిసలుగా మారడంపై మానసిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సామా జిక సాధనలకు బానిసవుతున్న యువత రోజంతా భోజనం లేకున్నా..భరించగలు గుతున్నారు.కానీ ఐదు నిమిషాలు ఇంటర్నెట్ అందుబాటులో లేకుంటే అసహానికి గురవుతున్నారంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.నేటి తరం యు వతకు సెల్ ఫోన్ సంకెళ్లు వేస్తుంది.యువతలో ఆధునికత అరుదైన రుగ్మతను తె చ్చిపెట్టింది.యువతరంపై స్మార్ట్ ఫోన్ ప్రభావం ఎక్కువగా పడుతుంది.ఫలితంగా యువత పలు సమస్యలను ఎదుర్కొంటుంది.టీనేజ్ లో యవ్వనంలోనే వినూత్న ఆలోచనలు..సృజనాత్మకతను వెలికి తీస్తాయి.

ఫేస్ బుక్..వాట్సప్..ట్విట్టర్ ఇలా పేరు ఏదేమైతేనే ఏదో ఒక మాధ్యమంలోనే యువత మాట్లాడుకుంటుంది.దీనిని అధిగమించకుంటే కెరీర్ కే ముప్పు వాటిల్లే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నా యి.మాటే మంత్రం లాంటిది..మాట మంత్రం లాంటిది.అది మనిషిని కదిలిస్తుంది.అందులో యువతను మరింత ఆలోచింప చేస్తుంది.అంతటి విలువైన మాట ఇప్పుడు మనుషుల మధ్య దూరమైం ది.ఒకప్పుడు ఇద్దరు స్నేహితులు కలిస్తే..కుశల ప్రశ్నలతో మొదలై కుటుంబ విషయా ల వరకు అన్ని మనసు విప్పి మాట్లాడుకునేవారు.కానీ ఇప్పుడు ఆ సంస్కృతి లేదు. అంతా సామాజిక మాధ్యమాల మధ్య గోల చోటు చేసుకుంటున్నారు.మొబైల్ ఫోన్ తెచ్చిన బలహీనత పలు ఇబ్బందులు..అనారోగ్యాలను తెచ్చిపెడుతుంది.మొబైల్ ఫోన్ లేకుంటే ఉండలేం అనే భయాన్ని(నోమే ఫొబియా) లాంటిదని వైద్య నిపుణు లు చెబుతున్నారు.ఇందులో ముఖ్యంగా యువత ఎక్కువగా ఉండటం గమనార్హ ము.మొబైల్ ఫోన్ ప్రధాన సమాచార మాధ్యమముగా మారిన తర్వాత సహజం గానే ఈ బలహీనత కూడా పెరుగుతుంది.ఇంట్లో కనపడని సందడి..ఉమ్మడి కుటుంబం భారతీయుల ప్రత్యేకము.ఒకప్పుడు రాత్రి భోజనాలయ్యాక అం తా ఓచోట కూర్చుని కబుర్లు చెప్పుకునేవారు.ఇంట్లో నలుగురు ఉన్న..ఇల్లంతా సం దడిగా కనిపించేది.ఇప్పుడు నలుగురు ఉన్నచోట కూడా మోనం రాజ్యమేలుతుం ది.చేతిలో మొబైల్ ఫోన్ ఉంటే ఎవరి లోకంలో వారు తేలియాడుతున్నారు.యువ తకు లైకులు..కామెంట్లు..ఇన్ స్ట్రా గ్రాములే జీవితంగా మారిపోయింది.అతి వినియోగం అనార్థం.. మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించకుంటే లేనిపోని ఇబ్బందులు తప్ప వు.అవసరం లేకున్నా మితిమీరిన పోకడలకు లోనవుతున్న వారు యువత షేర్లతో వాట్సాప్ బృందాలను రూపొందించుకుంటున్నారు.

కార్యాలయాలలో పనిచేసే మ హిళలు..లేక పురుషులు పెట్టే వాట్సాప్ మెసేజ్లు వారి భార్య లేక భర్త చూసినప్పుడు అనుమానాలకు బీజం పడే అవకాశాలు ఉన్నాయి.మొబైల్ ఫోన్ అదే పనిగా విని యోగించడం వల్ల యువతలో దృష్టి లోపాలు వచ్చే అవకాశం ఉంది.తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి..పిల్లలు నిత్యం లాబ్ టాప్.. సెల్ ఫోన్లు..ట్యాబులతో గడుపుతున్నారు.ఆ సమయ ములో ఇబ్బంది కలిగిస్తే కోపంతో ఊగిపోతారు.చదువును సైతం నిరక్ష ్యం చేస్తారు.. కొంత మంది తల్లిదండ్రులను కూడా ఎదిరిస్తారు..చాలామంది విజ్ఞానం కోసం విని యోగించుకోకుండా..కొత్త స్నేహితం కోసం వెతుకుతున్నారు.ఇలాంటి వారి పట్ల త ల్లిదండ్రులు అమాంతంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఎక్కువమంది రాత్రి వరకు చదువు కంటే..చాటింగ్ కే ప్రాధాన్యతమిస్తున్నారు.తమ పిల్లలు గదిలో అర్థరాత్రి వరకు లైట్ వెలుగుతుంటే బిడ్డ చదువుకుంటున్నారని తల్లిదండ్రులు ము రిసిపోతుంటారు.కానీ ఫలితాలు అలా ఉండవు.

వస్తువులు కొని ఇవ్వడంతోనే తమ పని అయిపోయిందని భావిస్తున్న తల్లిదండ్రులు వాటిని వారు ఎందుకు ఉపయోగి స్తున్నారని పట్టించుకోవడం లేదు.మనకు తెలియకుండానే మన పిల్లలు అనారోగ్య ము పాలవుతున్నారని మానసిక వైద్యులు హెచ్చరిస్తున్నారు. సెల్ ఫోన్ వల్ల కలిగే బలహీనత లక్షణాలు..ఉదయం లేవగానే సెల్ ఫోన్ చెక్ చేసుకోవడం..ఫోను మోగ కపోయినా మోగుతు న్న భావన కలిగి ఆత్రత పడడం..చేతులో సెల్ ఫోన్ లేక పోతే బోర్ గా ఫీల్ అవ్వడ ము..ఫోన్ కనిపించకుంటే కంగారు పడిపోవడం..ఏకాగ్రత లోపం సృజనాత్మకత త గ్గిపోవడం..ఫోన్ వాడుతున్నప్పుడు ప్రశాంతంగా ఉన్నట్లు అనిపించడం..ఫోన్ లేన ప్పుడు చిరాకుగా..కోపంగా ఉండడం..ఒక్కరోజులో రెండు గంటల కంటే ఎక్కువగా ఫోన్ వాడటం..ఒంటరితనము,డిప్రెషన్..ఒత్తిడి నుంచి బయట పడేందుకు అదో మార్గంగా ఎంచుకోవడం.

సెల్ ఫోన్ నుంచి బయటపడేందుకు ఏం చేయాలి..సెల్ ఫోను ఏ సందర్భంలో ఎక్కువసేపు వాడుతున్నాము అనే విషయాన్ని చెక్ చే సుకోవడం..సామాజిక మాధ్యమాల యాప్స్ ఫోన్ నుండి డి ఇన్ స్టాల్ చేయడం.. రోజులో కొంత సమయా నైనా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంచడం..మనుషులతో ము ఖాముఖి మాట్లాడ డానికి..చాటింగ్ లో మాట్లాడడానికి గల వ్యత్యాసాన్ని గుర్తిం చడం..పండుకు నేటప్పుడు..భోజనం చేసేటప్పుడు..వాష్ రూమ్ లో సెల్ ఫోన్ వా డకుండా ఉండడం..ఫ్రెండ్స్ తో కాలక్షేపం చేయడం..ఆటలు ఆడటం ఇలా చేయడం వల్ల సెల్ ఫోన్ నుంచి బయటపడవచ్చు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బి ఆర్ఎస్ నాయకుల బృందం

## ప్రభుత్వం పరిహారాన్ని అందజేసి బాధిత రైతులను ఆదుకోవాలి



*కామేపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*

తుఫాన్,అకాల వర్షాలతో పంటలు దెబ్బ తిని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం త క్షణమే పరిహారాన్ని అందజేసి ఆదుకోవా లని బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షు లు అంతోటి అచ్చయ్య,మండల ఉపాధ్య క్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,సామ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివా రం మండల కేంద్రమైన కామేపల్లిలో దెబ్బతిన్న వరి,పత్తి,మొక్కజొన్న పంటల ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బాధిత రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకు న్నారు.అనంతరం వారు మాట్లాడుతూ పంట నష్ట రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపిం చారు.పంట నష్టం వాటిల్లి రైతు లు గగ్గోలు చెందుతుండగా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు ఎకరానికి రూ.50వేల ను పరిహారంగా అందజేయాలని కోరారు.తడిసిన పంటలకు గిట్టుబాటు ధర క ల్పించాలని,రైతులకు అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చే యాలని డిమాండ్ చేశారు.లేని ఎడల ఆందోళనను మరింత ఉధృతం చేస్తామ ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీమండల నాయకులు బట్టు శంకర్ నాయక్,మూడు కృష్ణ ప్రసాద్ నాయక్,అజ్మీర రాజు,జరపల భగవాన్,లకావత్ బీమా,రాయలవెంకన్న,జల్లి రాములు ,కన్నమాల రాంబాబు,నాగులు మీరా, ఆదూరి ప్రసాద్,పాలెం మధు,దేవుండ్ల కృష్ణయ్య,ముప్పాళ్ల రాము,కురం సుధాక ర్,జరపల మోతి లాల్,లకావత్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు

## ఆయుష్ శాఖలో వి.టి దాస్ సేవలు అభినందనీయం.!

*తిరుమలాయపాలెం, నవంబర్ 02(ప్రభాత వార్త)*

ప్రభుత్వ ఆయుష్ శాఖలో సుధీర్ఘంగా 37 ఏళ్లపాటు మచ్చలేకుంగా ఫార్మసిస్ట్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన వట్టికూటి తిరుపతి దాస్(వి.టి దాస్) సేవలు అభినందనీయం అని బచ్చోడు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి అన్నారు. కాకరవాయి ఆయుష్ వైద్యశాల ఫార్మసిస్ట్ వి.టి దాస్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం ఖమ్మం నగరంలోని వివిసి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా పని చేసిన ప్రతి చోట తోటి సహోద్యోగులు,అధికారులు,ప్రజలతో మమేకమై ఉద్యోగ బాధ్యతలను నీతి నిజాయితీతో పాటు,ఓపిక సహనంతో వైద్య సేవలు అందించి,ఉత్తమ ఉద్యోగిగా గౌరవ మర్యాదలు పొందటం గర్వకారణం అని చెప్పారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని,దాస్ శేష జీవితమంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ప్రజలకి వైద్య సేవలు అందిస్తూ గడిచిపోవాలన్నారు.అనంతరం వి.టి దాస్ నర్సు బాయి దంపతులను శాలువా కప్పి,గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,అనపర్తి కొండలు,పాల వెంకన్న,అంగిరేకుల రమణరావు,గుజ్జ రామకృష్ణ,గుణగంటి వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, తిమ్మిడి హనుమంతరావు,పులిపలుపుల రమేష్,సుధాకర్, బయ్య రమేష్, వెంకట రమణ, లక్ష మ్మణ్, రామచంద్రు,నర్సయ్య,సతీష్, సైదమ్మ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్య, ఉపాధ్యాయ సమస్యల పట్ల స్పందించాలి

*కారేపల్లి: నవంబర్ 2 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం విద్య ఉపాధ్యాయ సమస్యల పట్ల తక్షణమే స్పందించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు ఆదివారం సింగరేణి మండల యూటీఎఫ్ మహాసభ 12వ మహాసభ ఖమ్మం లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన షేక్ రంజాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్సీ కమిటీ వేసిందని, ఆ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఊరించటం తప్ప చేతలలో చూపడం లేదన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం(డిఏ) ఉందని దానిని ప్రకటించకుండా తాత్సర్యం చేస్తున్నారన్నారు. దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, బిల్లులు, టీఎస్జిఎల్ఐ, సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణాధికారి పోస్టులైన డీఈవో, డిప్యూటీ డిఇఓ ,ఎంఈఓ పోస్టులను వెంటనే మంజూరు చేసి ఖాళీలను భర్తీచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏప్.ఎఫ్. డబ్ల్యూ ప్రధాన కార్యదర్శి జీవీ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ యూటీఎఫ్ ప్రారంభించిన ఏప్.ఎఫ్. డబ్ల్యూ కుటుంబ




సంక్షేమ పథకం ద్వారా మృతిచెందిన 48 మంది కుటుంబాలకు రూ. 6 లక్షలు చొప్పున రూ. 3 కోట్ల ఇచ్చి యూటీఎఫ్ సామాజిక బాధ్యత లో భాగం అయిందన్నారు. ఈ మహాసభ లో సంఘం జిల్లా కార్యదర్శులు బానోత్ రాందాస్, ధర్మసోత్ నాగేశ్వరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుధాకర్, వట్టికొండ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండి కృష్ణా రావు, ఎం.నరసింహారావు టీ. శేషయ్య , బీ. శంకర్, భీమా, బహదూర్ లాల్, ఎం. బాలు, తులసిదాస్, రమాదేవి, శ్రీలత, హబీబాబేగం సోఫియా బేగం, రజలీ పాషా, బాలస్వామి, చిన్నారాములు, కృష్ణా పాల్గొన్నారు. యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిసింగరేణి మండల యూటీఎఫ్ నూతన కమిటీని




మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు కేవీ కృష్ణా రావు, ప్రధాన కార్యదర్శిగా బానోత్ మంగీలాల్, ఉపాధ్యక్షులు గా ఆర్. నాగలక్ష్మి మ్మ, బీ. సూర్య, కోశాధికారి ఎటుకూరి నాగేశ్వరరావు, ఆడిటర్ దార రాంబాబు, ఏప్.ఎఫ్. డబ్ల్యూ మండల కన్వీనర్ గా మద్దినేని నాగేశ్వరరావు, కార్యదర్శులు గా పీ. రామారావు, ఎన్. శివకోటి, జీ. సంతులాల్, .ఏ. సుజాత, కృషజ్యోతి, కే. నరేంద్ర, ఎస్. పవన్ కళ్యాణ్, బీ. బాలకృష్ణ, డీ. కిరణ్, అకడమీక్ కమిటీ కన్వీనర్ గా డీ. ఈర్య, మాహిళ కన్వీనర్ బీ. సునీత, క్రీడా కన్వీనర్ శ్రీరాములు, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ మత్తోజ్ సోమయ్య చారి, సోషల్ మీడియా కన్వీనర్ గా బానోత్ మురళీ లతో పాటు కాంప్లెక్స్ లకు కన్వీనర్, కో కన్వీనర్ లను ఎన్నుకున్నారు.

# ప్రజా సంక్షేమమె ధ్యేయంగా సిపిఐ పోరాటాలు

**నేరేడుచర్ల నవంబర్ 2 (ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమ ధ్యేయంగా సిపిఐ పోరాటాలు చేపడుతుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడులు అన్నారు, ఆదివారం నేరేడుచర్లలో100 వార్షికోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన నేరేడుచర్లకు సిపిఐ జాత రానున్నదని సిపిఐ పార్టీ 100వ వార్షికోత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ వ్యాపితంగా జరుగుతున్న ప్రచార జాత సూర్యాపేట జిల్లాలో తొలుత నేరేడుచర్లలో ప్రారంభమవుతుందని వెల్లడించారు దేశంలో 100 సంవత్సరాల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ అని, 1925 డిసెంబర్ 26న మొట్టమొదటి కమ్యూనిస్టు సెల్ భారతదేశంలో ఏర్పడిందని ఆనాటి నుంచి నేటి వరకు అన్ని ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి కార్మిక కర్షక మహిళ విద్యార్థి యువజన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య నిలబడి ప్రజల కొరకు పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని మహోన్నత పోరాట చరిత్ర సిపిఐ సొంతం అని సంపూర్ణ స్వాతంత్రానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ అనితెలిపారు, అధికార్ర ఉన్నా లేకపోయినా అధికారంలో భాగస్వామ్యం ఉన్నా లేకపోయినా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిపిఐ ముందుకు కొనసాగుతుందని కొన్ని పార్టీలు



అధికారం కోల్పోగానే కనుమరుగైపోతున్నాయని మరికొందరు అధికారం పోగానే పార్టీలు మారుస్తున్నారని కానీ నిబద్ధతగల సిపిఐ కార్యకర్త ఆజాన్మాంతం ఎర్రజెండ భుజాన వేసుకుని ఆ పార్టీ సిద్ధాంతాల కోసమే పనిచేస్తుందన్నారుఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను టీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఆర్ కె రెసిడెన్సీ వన మహోత్సవం

**నేరేడుచర్ల నవంబర్ 2 (ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని ఎస్ ఆర్ కె రెసిడెన్సీ కుటుంబ సభ్యులు మండలంలోని మూసీ నది తీరాన ఉన్న సోమప్ప సోమేశ్వరాలయంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం సంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు, మొదట ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టు కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు, అనంతరం ఆటపాటలతో ఆనందోత్సాహాల నడుమ పిల్ల పెద్ద అందరూ కలిసి ఉత్సాహభరితంగా సాయంత్రం వరకు వన మహోత్సవ



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటపాటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె రెసిడెన్సీ పాలక మండలి అధ్యక్షులు భువనగిరి అంజయ్య ,



మాజీ సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కొత్త లక్ష్మణ్, అరి బండి కిరణ్, సుంకరక్రాంతి కుమార్, రావులపల్లి రోశయ్య, రాసంశెట్టి రాంబాబు, కందిబండ హరిబాబు, రామకృష్ణ, రవి, వెంకట సూరి, నరేందర్, ప్రదీప్తి, సులోచన, కుమారి, మధు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# గరిడేపల్లి లో అయ్యప్ప స్వాములకు అన్నదానం



**కామేపల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామం లో అయ్యప్ప స్వాములకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గుగులోత్ గోపి నివాస గృహం వద్ద స్వా ములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. తొలుత దీక్షపరులు సాంప్రదాయబ ద్ధంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి లేతాకుల మహబూబ్ రెడ్డి గురు స్వామి, వీరన్న గురుస్వామి, రాములు గురుస్వామి, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నా రు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కామేపల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం ఫీ డర్ లో విద్యుత్ సరఫరాకు అంతరా యం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను సోమవారం ఉదయం కట్ చేయడం జరుగుతుందని కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్ ఎస్.శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. ట్రీ కటింగ్ పనుల దృష్ట్యా పండితాపురం, అబ్బాస్ పురం ఏరియాల లో ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు వ్యవసాయ, గృహ విద్యుత్ విని యోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో



**నేరేడుచర్ల నవంబర్ 2 (ప్రభాతవార్త**

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ వ్యతిరేక, సైన్యం వ్యతిరేక వాక్యలకు నిరసనగా ఆదివారం సాయంత్రం నేరేడుచర్ల లో ప్రధాన కూడలి వద్ద బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు, ఈ రాస్తారోకోలో భారతీయ జనతా పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి , పాలకీడు మండల అధ్యక్షుడు రమావత్ నరేనాయక్, ఉరిమల్ల రామ్మూర్తి, తాళ్ల నరేందర్ రెడ్డి, ఏమి రెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఆకుల జగతయ్య, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, గంధం శావయ్య, మెట్టు మధు, వెన్నం సురేష్, బుస్స విమల, అంబటి నాగేశ్వరరావు , నారద మోహన్ రెడ్డి పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**గరిడేపల్లి, నవంబర్ 2, (ప్రభాతవార్త :**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బిజెపిపై చేసిన అనుచిత వ్యా ఖ్యలకు నిరసనగా గరిడే పల్లిలో ఆదివారం మం డల బిజెపి ఆధ్వ ర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశభక్తి, సత్యం, ప్రజాస్వామ్య పరిరక్షణకై పాటుపడుతున్న బిజెపి పార్టీపై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ పేరుతో అనవసరమైన, అబద్ధపు ఆరోపణలు చేయటం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డికి సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరు సోమయ్య, జనగల శ్రీనివాస్, నర్సింగ్ అంజయ్య, ు మేకపోతుల ప్రసాద్, కాంపాటి రాజు, నాయకులు నర్సింగ్ నాగ సైదులు, వాళ్ల నరేష్, బొమ్మ బాలకృష్ణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గరిడేపల్లి, నవంబర్ 2, (ప్రభాతవార్త :**

40 సంవత్సరాల తర్వాత చదువుకున్న పాఠశాలలో తోటి స్నేహితులతో కలిసిన క్షణాలు మధురమైన జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి అనడంలో సందేహం లేదు... అలాంటి మధుర క్షణాలను జ్ఞాపకాలుగా ఉంచుకునేందుకు గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలోని 1984 85 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అద్యంతం ఉత్సాహంగా ఉల్లాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 40 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన 60 మంది విద్యార్థులందరూ పాల్గొని ఈ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను, మధురమైన స్మృతులను పూర్వ విద్యార్థులందరూ పంచుకున్నారు. ఒకరికి ఒకరు మనసు విప్పి మాట్లాడుకున్నారు. వారి కుటుంబాల వివరాలను తెలుసుకొని ఆనందంగా గడిపారు. వారికి విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఆ వేదిక పైనుంచి పూర్వ విద్యార్థులందరూ తమ పరిచయాన్ని, ప్రస్తుతం చేస్తున్న పనిని, వారి కుటుంబ నేపథ్యాన్ని వివరించారు. అనంతరం ఆటపాటలతో అందరూ అలరించారు. పాఠశాల ఆవరణ అంతా తిరుగుతూ తాము చిన్నప్పుడు ఆడుకున్న స్థలాలను ఆటలను గుర్తు చేసుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. పాఠశాలల్లోని తరగతి గదులను చూసుకుంటూ తాము చేసిన అల్లరి పనులను, చిలిపి చేష్టలను ఒకరికి ఒకరు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, వీరబాబు, విజయకుమారితోపాటు పూర్వ విద్యార్థులు ఎడవెల్లి వెంకటరెడ్డి, కంబాలపల్లి వెంకటనారాయణ, కడియం వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, శ్రీనివాస్ తో పాటు 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో సమాధుల పండుగ

## మృతుల ఆత్మశాంతికై ప్రత్యేక ప్రార్థనలు



**కామేపల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త:**

కామేపల్లిలో సమాధుల పండుగను క్రైస్తవ సోదరులు ఆదివారం సాంప్రదాయబ ద్ధంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించా రు. ఈ సందర్భంగా పండుగ ప్రాధాన్యత ను కారేపల్లి విచారణ గురువులు రెవ. రెండ్. జి. ప్రవీణ్ క్రైస్తవ సోదరులకు వివరించారు. మృతి చెందిన చిలుముల బిక్షం (ప్రకాశం), మంగమ్మ దంపతుల ఆత్మ శాంతికై కుటుంబీకులతో కలిసి ప్రార్థన నిర్వహించారు. అదే విధంగా ప్రతి సమాధి



వద్దకు వెళ్ళి మృతి చెందిన వారి ఆత్మ శాంతికై కుటుంబీకులతో కలిసి ప్రార్థ న నిర్వహించారు. క్యాండిల్స్ వెలిగించి ప్రార్థనలు నిర్వహించారు. వారి జ్ఞాపకాల ను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యుల మనోధైర్యం కొరకు కూడా ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంతులు శీలపాక వీరభ ద్రం, చిలుముల శ్రీనివాస్ లక్ష్మి ్మ, సర్వయ్యమంజుల, రమేష్ఉపేంద్రమ్మ, రీనా, చిలుముల చంద్రశేఖర్, చిలుముల తిలక్, ఎస్. శేషయ్య, ఎస్. మహేష్, బుట్టి ప్రభాకర్, మార్కపూడి రాంబాబు, బుట్టి నాగరాజు, బుట్టి గోపి, చిప్పలపల్లి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.